




# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 21 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 3 శుక్రవారం మే 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -21 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 3 FRIDAY MAY 2024 | PAGES : 8 | Rs :2-00


## '400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం' - రాహుల్ సంచలన ఆరోపణ

శివమొగ్గ: మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని, వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు. అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల (%షాశీని ఝుఎష్ట్రు జుశ్రీవష్టఱశీఅం%) ప్రచార సభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మాస్ రేపిస్ట్ గా పేర్కొన్నారు. 'ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి, వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార ఘటన . ఓట్ల గురించి వాళ్లు (భాజపా కూటమి) అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోదీ మద్దతు పలికారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని భాజపాకు చెందిన ప్రతీఒక్క నేతకు తెలుసునని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయినప్పటికీ అతడికి మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు.

# లైంగిక వేధింపుల ఎఫెక్ట్.. బ్రిజ్‌భూషణ్ స్థానంలో కుమారుడికి టికెట్

దిల్లీ: అనుకున్నట్లే జరిగింది. రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ బ్రిజ్‌భూషణ్ ను ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పక్కనబెట్టి ంది. అయితే ఆ స్థానంలో ఆయన కుమారుడికి టికెట్ కల్పించింది. ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ స్థానం నుంచి కరణ్ భూషణ్ సింగ్ పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇక రాయ బరేలీ నుంచి దినేశ్ ప్రతాప్ సింగ్‌ను నిలబెట్టింది .కైసర్‌గంజ్ లోక్‌సభ స్థానా నికి వరుసగా మూడు పర్యాయాలుగా బ్రిజ్‌భూషణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో 2లక్షల మెజార్టీతో విజయం సాధించారు. అయితే లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ గతేడాది జనవరిలో అగ్రశ్రేణి రెజ్లర్లు ఆయనకు వ్యతిరేకంగా రోడ్డెక్కి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి బ్రిజ్‌భూషణ్ పేరు వార్తల్లో నిలిచింది. ఈ క్రమంలోనే రెజ్లింగ్ సమాఖ్య నుంచి వైదొలిగిన ఆయన క్రీడారాజకీయాలకు స్వస్తి పలికారు. అయితే, జాతీయ స్థాయి రెజ్లర్ల ఆందోళన నేపథ్యంలో ఆయనపై పార్టీలో తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. ఈ క్రమంలోనే తాజా ఎన్నికల్లో ఆయనను భాజపా హైకమాండ్ పక్కనబెట్టింది. కానీ, ఉత్తరప్రదేశ్‌లో అతిపెద్ద బాహుబలి నేతల్లో ఒకరిగా బ్రిజ్‌భూషణ్‌కు పేరుంది. భారీ సంఖ్యలో కేసులు ఉన్నప్పటికీ.. ఎంపీగా ఏకంగా



ఆరుసార్లు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. విద్యాసంస్థలు, అఖాడాలు నిర్వహిస్తూ యువతలో పాపులారిటీ సంపాదించారు. యూపీలోని గోండా చుట్టుపక్కల అరడజను జిల్లాలో ఆయన హవా కనపడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే కైసర్‌గంజ్ స్థానంలో పార్టీ ఆయన కుమారుడికి అవకాశం కల్పించి నట్లు తెలుస్తోంది. బ్రిజ్‌భూషణ్ చిన్న కుమా రుడైన కరణ్ ప్రస్తుతం యూపీ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నారు. గోండాలోని కో-ఆపరేటివ్ విలేజ్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌కు అధ్యక్షుడిగానూ వ్యవహరిస్తున్నారు. బ్రిజ్‌భూషణ్ మరో కుమారుడు ప్రతీక్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు.

### రాయ్‌బరేలీ బరిలో మంత్రి..

ఇక, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయ్‌బరేలీ స్థానంలో రాష్ట్ర మంత్రి దినేశ్ ప్రతాప్ సింగ్‌ను బరిలోకి దించింది. 2019 ఎన్నికల్లోనూ ఈయన సోనియాపై పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 2022లో శాసనమండలి నుంచి ఎన్నికై కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. తొలుత ఈ స్థానం నుంచి వరుణ్ గాంధీని నిలబెడతారని ప్రచారం జరిగింది. పార్టీ ప్రతిపాదనకు ఆయన తిరస్కరించినట్లు తెలిసింది. కాగా.. ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న సోనియా ఇటీవలే రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. కుమార్తె కోసమే ఆమె పోటీ నుంచి వైదొలిగినట్లు వార్తలు వచ్చాయి. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేస్తారని గత కొంతకాలంగా వినిపిస్తున్నా.. దీనిపై కాంగ్రెస్ ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. అమేఠీ, రాయ్‌బరేలీ స్థానాలకు హస్తం పార్టీ ఈ రోజే అభ్యర్థులను ఖరారు చేసే అవకాశముంది. కైసర్‌గంజ్, అమేఠీ, రాయ్‌బరేలీ స్థానాలకు ఐదో విడతలో భాగంగా మే 20వ తేదీన పోలింగ్ జరగనుంది. నామినేషన్ దాఖలు చేయడానికి తుదిగడువు రేపటి (మార్చి 3)తో ముగియనుంది.

## వైకాపా రంగుల పిచ్చితో రూ.2300 కోట్లు దుబారా: పవన్ కల్యాణ్

పాలకొండ: ప్రభుత్వ భవనాలకు వైకాపా రంగులు వేయడానికి రూ. 1300 కోట్లు, తీసేయడానికి రూ.వెయ్యి కోట్లు ఖర్చు పెట్టారు. రంగుల పిచ్చిలో వైకాపా ప్రభుత్వం రూ. 2,300 కోట్లు దుబారా చేసిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. అందులో రూ. 220 కోట్లు వెచ్చిస్తే తోటపల్లి రిజర్వాయర్ ఎడమ కాలువ పూర్తయ్యేదన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో నిర్వహించిన వారాహి విజయయాత్ర సభలో పవన్ ప్రసంగించారు. "సిక్కోలు యువత భగభగ మండే నిప్పుకణికలు.. తెగించి పోరాడాలి. 1960లో బామిని మండలంలో జగన్ లాంటి దోపిడీదారుల దాష్టీకాలు తట్టుకోలేక ఉత్తరాంధ్ర ప్రజానీకం తిరగబడింది. ఆరోజులు మళ్లీ వస్తాయని జగన్‌కు చెప్పండి. గ్రామం.. సంగ్రామంగా మారడానికి ఎక్కువ సమయం పట్టదు. తప్పు జరిగినప్పుడు ఎదురించకపోతే మన భవిష్యత్తు దెబ్బతింటుంది. జై ఉత్తరాంధ్ర అంటే సరిపోదు.. అన్యాయం జరిగినప్పుడు తిరబడాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక సీతంపేటలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పూర్తి చేస్తాం. వృద్ధాప్య పింఛను రూ. 4వేలు ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. ప్రతి రైతుకు ఏటా రూ. 20వేల



పెట్టుబడి సాయం అందిస్తాం. సీపీఎస్ సమస్యకు ఏడాదిలోపు పరిష్కారం చూపుతాం. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందేలా చర్యలు తీసుకుంటాం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తాం. వారి సంక్షేమ నిధికి రూ.కోటి విరాళం ఇస్తా. పంచాయతీలకు కేంద్ర నిధులు అందించే బాధ్యత తీసుకుంటాం. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తాం. పాలకొండలో పరిశ్రమలు, పెట్టుబడులు పెట్టే బాధ్యత తీసుకుంటాం" అని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

## ప్రజలకు భూములు జగన్ తాత, నాన్న ఇచ్చారా?: చంద్రబాబు

రాయచోటి: జగన్ రాజకీయాల్లో ఉంటే ప్రజల బతుకులు దిగజారుతాయని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో నిర్వహించిన ప్రజా గళం సభలో ఆయన ప్రసంగించారు. "పట్టాదారు పాసు పుస్తకంపై జగన్ బొమ్మ పెట్టారు. ప్రజలకు భూములు జగన్ తాత, నాన్న ఇచ్చారా? ఆస్తి మీదా? జగన్‌దా? ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు తీసుకువస్తున్నారు. ఆ చట్టం అమలైతే మీ భూములు మీవి కావు. భూములకు సంబంధించి నకలు పత్రాలు మీకు ఇస్తారు. భూమి రికార్డులు మార్చినందువల్ల చేనేత కార్మికుడి కుటుంబం విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. వైకాపాకి ఓటు వేస్తే మీ ఊరికి కూడా గొడ్డలి వస్తుంది. జాబు రావాలంటే బాబు రావాలి. గంజాయి కావాలంటే జగన్ ఉండాలి .గెలుపు మనదే.. అభివృద్ధికి పునాదులు వేసుకుందాం. వైకాపా ఎన్నికల మ్యానిఫెస్టోలో 99శాతం హామీలు అమలు కాలేదు. కూటమి మ్యానిఫెస్టోలో దమ్ముంది. అన్ని వర్గాల వారికి న్యాయం చేశాం. సంపద



సృష్టించి.. ప్రజలకు పంచడమే మా విధా నం. అధికారంలోకి వచ్చిన వారంలో జగన్ సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. పీఆర్‌సీ ఇస్తామన్నారు. ఈ హామీలన్నీ ఏమయ్యాయి?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

## ఐదేళ్లలో జగన్ అవినీతి రూ.8 లక్షల కోట్లు

### తెదేపా నేత పట్టాభిరామ్



అమరావతి: ఐదేళ్లలో వైఎస్ జగన్ రూ. 8 లక్షల కోట్ల అవినీతి చేశారని తెదేపా నేత కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో భాజపా, జనసేన నేతలతో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతికి అడ్డుకట్ట వేస్తే సంక్షేమ కార్యక్రమాలన్నీ అమలు చేయవచ్చన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతిని అరికట్టి.. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని తెలిపారు. కూటమి మ్యానిఫెస్టోలోని ప్రతి పథకాన్నీ అమలు చేస్తామన్నారు. భాజపా మ్యానిఫెస్టో ప్రజల జాతీయ ఆకాంక్షలను.. తెదేపా, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేరుస్తాయని భాజపా నేత లంకా దినకర్ అన్నారు. "భాజపా జాతీయ శక్తి..

## మోడీ నోరు విప్పాల్సిందే- వైసీపీ మంత్రి అమర్నాథ్ డిమాండ్..!



అమరావతి :ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శల పర్వం కొనసాగుతోంది. అయితే అదే సమయంలో వైసీపీ, విపక్ష ఎన్డీయే కూటమికీ మధ్య జరుగుతున్న పోరు కూడా మలుపులు తిరుగుతోంది. ఇన్నాళ్లూ ప్రధాని మోడీతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన వైసీపీకి ఇప్పుడు ఎన్నికల వేళ ఎన్డీయేతో పోరులో భాగంగా ఆయన్నూ టార్గెట్ చేయక తప్పడం లేదు. దీంతో వైసీపీ మంత్రి అమర్నాథ్ మోడీ ముందు కీలక డిమాండ్ పెట్టారు. ప్రధాని మోడీ ఎన్డీయే కూటమి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 7, 8 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించబోతున్నారు. అలాగే ఉమ్మడి విశాఖ జిల్లాలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై జనంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. దీంతో రాజకీయ పార్టీలు ఎవరికి వారు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమంటే, మేం వ్యతిరేకమంటూ చెప్పుకుంటున్నాయి. వైసీపీ ఇప్పుడు మరో అడుగు ముందుకేసి దీనిపై ప్రధాని మోడీని టార్గెట్ చేయడం మొదలుపెడుతోంది. ఇందులో భాగంగా వైసీపీ మంత్రి గుడివాడ అమర్నాథ్.. మోడీ అనకాపల్లి బహిరంగసభలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై నోరు విప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై బీజేపీ విధానం ఏంటో ఆయన స్పష్టం చేయాలన్నారు. అనకాపల్లిలోనే ప్రధాని దీనిపై క్లారిటీ ఇస్తే జనం ఎన్డీయే కూటమిని నమ్ముతారని తెలిపారు. అంతే తప్ప ఎన్డీయే నేతలు చెప్తున్న మాటల్ని జనం నమ్మే పరిస్థితుల్లో నమ్మడం లేదన్నారు. వాస్తవానికి వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్రం గత రెండేళ్లలో తీవ్ర ప్రయత్నాలు చేసింది. అయితే వైసీపీతో పాటు ఇతర విపక్షాలు కూడా దీన్ని వ్యతిరేకిస్తుండటంతో ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. ఆలోపు స్టీల్ ప్లాంట్ కు బొగ్గు కొరత, ఇతర ముడి సరుకు కొరతలు కూడా తలెత్తాయి. దీనిపై రాష్ట్రంలో అధికార, విపక్షాలు మాట్లాడలేని పరిస్థితి. తాజాగా గాజువాక వెళ్లిన సీఎం జగన్ ను ప్లాంట్ కార్మిక నేతలు కలిశారు. వారు నిలబెట్టిన అభ్యర్థిని తప్పించి, వైసీపీ అభ్యర్థి అమర్నాథ్ కు ఓట్లు వేయించాలని జగన్ సూచించారు.

## దిల్లీ ఎల్జీ కీలక నిర్ణయం.. మహిళా కమిషన్‌లో 223 మంది తొలగింపు



దిల్లీ: దేశ రాజధానిలో లెఫ్టినెంట్ గవర్నర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం మధ్య విభేదాలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. దిల్లీ మహిళా కమిషన్ లో 223 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ఛైర్‌పర్సన్ స్వాతి మాలివాల్ నిబంధనలను ఉల్లంఘించి మరీ వీరిని నియమించారని అందులో ఆరోపించారు. "చట్ట ప్రకారం దిల్లీ మహిళా కమిషన్‌లో 40 పోస్టులను మాత్రమే కేటాయించారు. కానీ, మాజీ ఛైర్‌పర్సన్ స్వాతి మాలివాల్.. లెఫ్టినెంట్ గవర్నర్, ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే 223 కొత్త ఉద్యోగాలను సృష్టించారు. కాంట్రాక్టు ఉద్యోగుల కింద వీరిని నియమించుకున్నారు. అయితే, ఒప్పంద నియామకాలు చేపట్టేందుకు కమిషన్‌కు అధికారం లేదు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ప్రభుత్వంపై అదనపు భారం మోపే నిర్ణయాలను కమిషన్ తీసుకోకూడదు" అని ఎల్జీ కార్యాలయం తన ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఇక కమిషన్ సిబ్బంది వేతనాలు, భత్యాల పెంపు విషయంలోనూ మార్గదర్శకాలను ఉల్లంఘించారని దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపింది. చట్ట విరుద్ధంగా విధుల్లోకి తీసుకున్న ఆ 223 మంది ఉద్యోగులను తక్షణమే తొలగిస్తున్నట్లు స్పష్టం చేసింది. దిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా 9 ఏళ్ల పాటు స్వాతి మాలివాల్ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ ఏడాది జనవరిలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆమెను రాజ్యసభకు నామినేట్ చేసింది. ఆ తర్వాత నుంచి కమిషన్ ఛైర్‌పర్సన్ పదవి ఖాళీగా ఉంది. ఈ ఉత్తర్వులను స్వాతి మాలివాల్ సోషల్ మీడియా వేదికగా ఖండించారు. "ఒప్పంద ఉద్యోగులను తొలగిస్తే మహిళా కమిషన్‌ను మూసివేయాల్సిన పరిస్థితి ఉంటుంది. ఎంతో మంది త్యాగాల ఫలితంగా ఈ సంస్థను ఏర్పాటు చేసుకోగలిగాం. అలాంటి కమిషన్‌కు సిబ్బందిని ఇచ్చి రక్షణ కల్పించాల్సింది పోయి.. దాన్ని సమూలంగా నాశనం చేయాలని చూస్తున్నారు. నేను బతికి ఉన్నంతవరకు అలా జరగనివ్వను. కావాలంటే నన్ను జైల్లో పెట్టండి.. మహిళలను వేధించొద్దు" అని ఆమె రాసుకొచ్చారు.

## పోలింగ్ సమయం పెంచండి.. ఈసీకి తెదేపా విజ్ఞప్తి

అమరావతి: ఏపీలో ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయంలో మార్పులు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని తెదేపా కోరింది. మధ్యాహ్న సమయంలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండటంతో..ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేదని, స్వల్ప మార్పులు చేయాలని ఆ పార్టీ సీనియర్ నేత కనకమేడల రవీంద్రకుమార్ ఈసీకి లేఖ రాశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5వరకు ఉన్న పోలింగ్ సమయాన్ని మరో గంటపాటు పెంచాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఓటింగ్ శాతం పెరుగుతుందని ఈసీ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే తెలంగాణలో పోలింగ్ సమయాన్ని పొడిగించిన విషయాన్ని లేఖలో



ప్రస్తావించారు. ఏపీలోని మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాలు, 25 లోక్‌సభ స్థానాలకు మే 13న పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే.

## ఏపీలో 4.14 కోట్ల మంది ఓటర్లు.. 46,389 పోలింగ్ కేంద్రాలు

అమరావతి: రాష్ట్రంలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్‌మీనా తెలిపారు. విజయవాడలోని ఈసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 65,707 మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. "రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1500 మంది ఓటర్లకు అవకాశం కల్పిస్తాం. ఓటర్ల సంఖ్య 1500 దాటితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో 224 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల కోసం ఈసీకి ప్రతిపాదనలు పంపాం. సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 16,345 ఫిర్యాదులు




అందాయి. డబ్బు, మద్యం పంపిణీపై 200 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 10,403 ఫిర్యాదులు కచ్చితమైనవి కావడంతో పరిష్కరించాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 864 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## వృద్ధులకు ఆరోగ్య భీమా!

అరవై అయిదేళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఇది అక్షరాలా ఆనందం కలిగించే వార్త. పిల్లలు, విద్యార్థులు, గర్భిణులు, సీనియర్ సిటిజన్లతో సహా అన్ని వర్గాలకూ ఆరోగ్య బీమా పాలసీలు అందివ్వాలనే కొత్త నిర్ణయం వచ్చింది.దేశంలోని బీమా పాలసీలకు సంబంధించి అత్యున్నత నియంత్రణ సంస్థ అయిన 'భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ' (ఐఆర్‌డీఏఐ) ఆ మేరకు బీమా సంస్థలన్నిటికీ ఆదేశాలు జారీ చేసింది.ఇకపై క్యాన్సర్, హృద్రోగం, మూత్రపిండాల వైఫల్యం, ఎయిడ్స్ లాంటి వ్యాధులున్నాయని ఆరోగ్య బీమా పాలసీలు నిరాకరించడానికి వీల్లేదని తేల్చింది. అదే సమయంలో, నియమ నిబంధనలు పాటిస్తూ ఆయా వయసుల వారికి తగ్గట్టుగా ప్రత్యేకమైన బీమా పాలసీలు రూపొందించుకొనే స్వేచ్ఛ సంస్థలకు ఇచ్చింది. దీంతో, ఇప్పుడిక 65 ఏళ్ళు, ఆపై బడిన తర్వాత కూడా కొత్తగా ఆరోగ్య బీమా పాలసీ తీసుకొనే వీలు చిక్కింది. 70 ఏళ్ళ పైబడిన ప్రతి ఒక్కరినీ కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం కిందకు తెస్తామని అధికార పక్షం పేర్కొన్న కొద్ది రోజులకే ఈ నిర్ణయం రావడం గమనార్హం.అలాగే, సీనియర్ సిటిజన్ల సమస్యలు, ఆరోగ్య బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికై ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని బీమా సంస్థలకు ప్రాధికార సంస్థ సూచించింది. పాలసీ కొనడానికి ముందే ఆరోగ్య ఇబ్బందులు ఉన్నప్పటికీ వారికి తగిన ఆరోగ్య బీమా పాలసీలు తప్పక ఇవ్వాలని పేర్కొంది. ముందుగానే ఉన్న వ్యాధుల (పీఈడీ) విషయంలో బీమా రక్షణకు నిరీక్షించే కాలాన్ని మునుపటి 48 నెలల నుంచి 36 నెలలకే తగ్గించింది.బీమా అంశంలో ఈ సరికొత్త సంస్కరణలు అటు ఊహించని ఆరోగ్య ఖర్చులు ఎదురైన వృద్ధులకే కాక, వయసు మీద పడ్డ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతలు చూసుకుంటున్న ఉద్యోగులకూ పెద్ద ఊరట. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, వ్యాధుల బారి నుంచి తమకు ప్రేమాస్పదులైన వ్యక్తులకు రక్షణనిచ్చేందుకు కొండంత అండ. వయోవృద్ధులకు పరిమిత ప్రయోజనాలే అందిస్తున్న ప్రస్తుత ధోరణి నుంచి బీమా సంస్థలు బయటకొచ్చి, తల్లితండ్రులతో సహా పాలసీదారు కుటుంబం మొత్తానికీ సమగ్ర బీమా వసతి కల్పించేలా కొత్త పాలసీలు తేగలుగుతాయి. ఇప్పటికే ఉన్న పాలసీలను సైతం మార్చగలుగుతాయి.నిజానికి, వయసు మీద పడ్డాకనే ఎవరికైనా ఆరోగ్య బీమా మరింత అవసరం, ఉపయోగం. ఇప్పటి దాకా నిర్ణీత వయసు దాటాక వ్యక్తిగత ఆరోగ్య బీమాకు వీలుండేది కాదు. కానీ, కొత్త సంస్క రణలతో ఆ అడ్డంకి తొలగింది. ప్రత్యేకించి రానున్న రోజుల్లో మన దేశ జనాభాకు ఇది కీలకం. 2011 తర్వాత దేశంలో జనగణన జరగలేదన్న మాటే కానీ, ఐరాస జనాభా నిధి, ఇతర నిపుణుల లెక్క ప్రకారం భారత జనాభా చైనాకు సమానంగా ఉంది.2023లో ఒక దశలో మనం చైనాను దాటినట్టు కూడా అంచనా. ఈ ఐరాస అంచనాల ఆధారంగా నిరుడు 'భారత వార్ధక్య నివేదిక – 2023'ను సిద్ధం చేశారు. దాని ప్రకారం దేశంలో 10 శాతమున్న సీనియర్ సిటిజన్ల జనాభా వచ్చే 2050 నాటికి ఏకంగా 30 శాతానికి పెరగనుంది. మరోమాటలో అరవై ఏళ్ళ పైబడిన వారి సంఖ్య 2022 నాటి 14.9 కోట్ల నుంచి 34.7 కోట్లకు చేరుతుంది. అది అమెరికా ప్రస్తుత జనాభా కన్నా ఎక్కువ.ఒక్క భారత్‌లోనే కాదు... అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో వయోవృద్ధులు దాదాపు 16 నుంచి 28 శాతం దాకా ఉన్నారు. మెరుగైన ఆరోగ్య వసతులు, పెరిగిన ఆయుఃప్రమాణం వల్ల ఈ సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సీనియర్ సిటిజన్ల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వ నిధులతో ప్రజారోగ్య వ్యవస్థలున్నా, ఇతర దేశాల్లో మాత్రం ఖరీదైన ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణే దిక్కు.అలాంటి చోట్ల ఖర్చెక్కువ, వయసు పెరిగే కొద్దీ ఆరోగ్య బీమాకు చెల్లించాల్సిన ప్రీమియమ్‌లూ ఎక్కువన్నది నిజమే. కానీ, 65 ఏళ్ళు దాటితే కొత్తగా ఆరోగ్య బీమా తీసుకోవడానికి వీలు కాదనే నిబంధన చాలా దేశాల్లో లేదని గమనించాలి. ఇప్పుడు మన దేశమూ ఆ మార్గంలోకి వచ్చి, గరిష్ఠ వయఃపరిమితి షరతు లేకుండా, అన్ని వయసుల వారికీ ఆరోగ్య బీమా పాలసీలు అందుబాటులోకి తెచ్చిందన్న మాట. దానికి తోడు పీఈడీ నిరీక్షణ కాలాన్ని తగ్గించడం, తీవ్ర వ్యాధులున్నా సరే బీమా ఇవ్వాలనడం ప్రజానుకూల, ప్రశంసాత్మక నిర్ణయాలు.ప్రాధికార సంస్థ ఆ మధ్య జీవిత బీమా పథకాల సరెండర్ ఛార్జీల విషయంలో సంస్కరణలు తెచ్చింది. మళ్ళీ ఇప్పుడిలా వినియోగదారుల పక్షాన మరోసారి మరికొన్ని నిబంధనల్ని సవరించడం విశేషం. అయితే, అదే సమయంలో బీమా సంస్థలు తమ ఉత్పత్తులను వినియోగదారులకు స్నేహపూర్వకంగా ఉండేలా చూడడం అవసరం. ప్రాధికార సంస్థ ఆదేశాల స్ఫూర్తిని విస్మరించి, అందుబాటులో లేని అతి ఖరీదైన పాలసీలను సంస్థలు తీసుకొస్తే నిష్ప్రయోజనం.అర్థం కాని సాంకేతిక పదజాలం, సంక్లిష్టతలతో పాలసీలు తీసుకొచ్చినా కస్టమర్లు విముఖత చూపుతారు. పాలసీలలో పారదర్శకత పాటిస్తూ, ఇబ్బంది లేకుండా సులభంగా క్లెయిమ్‌లు పరిష్కారమయ్యే మార్గాన్ని బీమా సంస్థలు అనుసరిస్తే మంచిది. అప్పుడే వినియోగదారులు ఉత్సాహంగా ముందుకు వస్తారు. తాజా బీమా సంస్కరణల తాలూకు ఫలితమూ సమాజానికి అందివస్తుంది.దేశంలోని సీనియర్ సిటి జన్లలో నూటికి 98 మందికి ఇవాళ్టికీ ఆరోగ్య బీమా లేకపోవడం సిగ్గుచేటు. అంతకంతకూ పెరుగు తున్న వైద్య, ఆరోగ్యసేవల ఖర్చు రీత్యా బీమా ఆపత్కాలంలో బలమైన భరోసా. జీవితం పొడు గునా కుటుంబానికీ, సమాజానికీ తమ వంతు సేవ చేసి, ప్రకృతి సహజపరిణామంగా వయసుపై పడ్డ ఈ పండుటాకుల గురించి పాలకులు లోతుగా ఆలోచించాలి. బీమా పాలసీలొక్కటే సరిపోవు. ఆర్థికంగానే కాక ఆరోగ్యపరంగానూ వారి బాగు కోసం ఇతర ప్రత్యామ్నాయాలనూ అన్వేషించాలి.

# జగనన్నతోనే అందరికీ మేలు: ఎన్నికల ప్రచారంలో మంత్రి కొట్టు

తాడేపల్లిగూడెం,మే 2: జగనన్నతోనే అందరికీ మేలు జరుగుతుందని డిప్యూటీ సీఎం, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెం మండలంలో పెదతాడేపల్లి, వెంకటరామన్నగూడెం, జగ్గన్నపేట, రామన్నగూడెం గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వడంతో మెట్ట ప్రాంత భూములు విలువ పెరిగిందన్నారు. వ్యవసాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లాభసాటిగా మార్చారన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా, వైయస్సార్ చేయూత, ఆసరా, జగనన్న విద్య దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక... ఇలా అనేక సంక్షేమ పథకాలతో పేదల కుటుంబాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక వెలుగులు నింపారన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా ఎగ్గొట్టాడని గుర్తు చేశారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేయడంతో పాటు, ఇవ్వని హామీలను కూడా అమలు చేసి చూపించారు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 లక్షల మందికి జగనన్న ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాబోవు ఐదేళ్లలో 87 వేల కోట్లతో జగనన్న కాలనీలలో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, వీధిలైట్లు, మంచినీటి సదుపాయం వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించారు అన్నారు. ఇంత గొప్ప పరిపాలన భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగడం లేదన్నారు. తన ప్రత్యర్థి నేపథ్యం చూడాలని కోరారు. గుండాయిజం, రౌడీయిజం, సెటిల్మెంట్లు, పేకాట క్లబ్ లు వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారంతా కూటమిలో ఉన్నారని మంత్రి కొట్టు ధ్వజమెత్తారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉ మాబాలను గెలిపించాలని కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, మాజీ ఎమ్మెల్యే పసల కనక సుందర రావు, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, రూరల్ మండలం పార్టీ ప్రెసిడెంట్ జడ్డు హరిబాబు, మహిళా ప్రెసిడెంట్ నూనె రాధ, యూత్ ప్రెసిడెంట్ ములకాల రాంబాబు, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్న జనార్ధన్ రావు, పెద తాడేపల్లి సొసైటీ చైర్మన్ పరిమి తులసీదాస్, గౌడ సంఘం నాయకులు కారింకి వీర్రాజు, వెంకటరామన్న గూడెం సర్పంచ్ పోలిమోను నాగ అంజుష, వైసిపి నాయకులు పోలిమోను శ్రీనివాసరావు, జగ్గన్నపేట సర్పంచ్ ములకాల సూర్యారావు, రామన్నగూడెం సర్పంచ్ చింతా వెంకటరావు, తాడేపల్లిగూడెం సొసైటీ చైర్మన్ గుమ్మల్ల తాతారావు, డైరెక్టర్ నీలపాల రామన్న, ఆరుల్ల మాజీ సర్పంచ్ మాకరాజు సతీష్, మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ముప్పిడి వెంకటరామిరెడ్డి (పెద్దబ్బు), ఇంకా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి గ్రామంలోనూ యువకులు పెద్ద ఎత్తున మోటారు సైకిళ్లపై ర్యాలీగా ప్రచారంలో పాల్గొన్నారు. మహిళలు హారతులు పట్టారు. ప్రచారం ఆధ్యాయంతో జోరుగా, హుషారుగా సాగింది.

# సమాచార హక్కు చట్టం గురించి ప్రతి భారతీయుడు తెలుసుకోవాలి



### జై ఆంధ్ర ( జై భారత్ ) జాతీయ అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్

హైదరాబాద్ : జై ఆంధ్ర– జై తెలంగాణ ( జై భారత్ ) సమాచార హక్కు సంఘం జాతీయ అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని తుంగలోకి తొక్కలని చూస్తున్నాయని అన్నారు . మే 3 నుండి రెండు రోజులు పాటు తెలంగాణ కమిటీ సభ్యులతో కలిసి భవిష్యత్తు కార్యచరణ పై చర్చిస్తామన్నారు . ప్రభుత్వాలు ఈ చట్టంపై అవగాహన సదస్సు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు అన్నారు . ఈ చట్టంపై ప్రతి భారతీయుడికి అవగాహన అవసరం అన్నారు . ఆంధ్రప్రదేశ్లో సుమారు 20 జిల్లాల్లో తెలంగాణ మూడు జిల్లాల లో సమావేశాలు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు . సెక్షన్ ( 4 ) ప్రకారం కోరిన సమాచారం తెలుగు భాషలోనే ఇవ్వాలన్నారు . ప్రజలు మేలుకొని ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని జాతీయ అధ్యక్షులు బీ హెచ్ సుమిత్రానందన్ అన్నారు .

# ఎన్నికలు సజావుగా జరిగేలా పోలింగ్ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలి

నరసాపురం ,మే 2 (రాయల్ జర్నలిజం): ఎన్నికలు సజావుగా జరిగేలా పోలింగ్ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో ఎం అచ్యుత అంబరీష్ అన్నారు నరసాపురం వై ఎన్ ఎం కాలేజీలో గురువారం పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో, నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎం అచ్యుత అంబరీష్ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది సమిష్టిగా పనిచేసి ఎన్నికలు విజయవంతం చేయాలని ఆయన అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కం రిసెప్షన్ సెంటర్ నుండి పోలింగ్ సామాగ్రిని తీసుకునే సమయంలో ఒకటికి రెండుసార్లు చెక్ చేయించుకోవాలని సూచించారు. ఎన్నికల సామాగ్రిని స్వీకరించిన తర్వాత ప్రిసీడింగ్, సహాయ ప్రెసిడెంట్ అధికారులు అక్కడనుండి రూట్ బస్సుల్లో నేరుగా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు.



# 16 వారాల సర్టిఫికెట్ కోర్సు ప్రారంభోత్సవం

అత్తిలి,మే 2 (రాయల్ జర్నలిజం): డా. వై. ఎస్. ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం, వెంకటరామన్న గూడెంలో ని ఉద్యాన కళాశాల నందు ఉద్యాన నర్సరీల నిర్వహణ లో 16 వారాల సర్టిఫికెట్ కోర్సు యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమం మే 2న ఘనంగా నిర్వహించారు . ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ తోలేటి జానకిరాంగారు మాట్లాడుతూ ఉద్యాన రంగంలో నర్సరీ మొక్కలకు ఎంతగానో డిమాండ్ వుంది కనుక నర్సరీలను స్థాపించాలనుకునేవారికి మరియు నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి ఈ సర్టిఫికెట్ కోర్స్ ఉపయోగపడుతుందని తెలియచేసారు. కోర్స్ నకు నమోదు చేసుకున్న ఔత్సాహికులయిన యువతీయువకులు, రైతులు మరియు మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ ఏ. ఎస్. పద్మావతమ్మ గారు ఆకాంక్షించారు. ఈ కోర్సులో మొక్కల ప్రవర్ధనా పద్ధతులు, నర్సరీలలో మొక్కల పెంపకం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర సస్యరక్షణ, నర్సరీల



సందర్శన, మార్కెటింగ్ పద్ధతులు మొదలయిన అంశాల గురించి వివరంగా థియరీ మరియు ప్రాక్టీకల్స్ రూపంలో తరగతులు జరుగుతాయని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవి వివరించారు. డా. వై. ఎస్. ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం, వెంకటరామన్న గూడెంలో ని ఉద్యాన కళాశాల నందు ఉద్యాన నర్సరీల నిర్వహణ లో 16 వారాల సర్టిఫికెట్ కోర్సు యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమం మే 2న ఘనంగా నిర్వహించారు . ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ తోలేటి జానకిరాంగారు మాట్లాడుతూ ఉద్యాన రంగంలో నర్సరీ మొక్కలకు ఎంతగానో డిమాండ్ వుంది కనుక నర్సరీలను స్థాపించాలనుకునేవారికి మరియు నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి ఈ సర్టిఫికెట్ కోర్స్ ఉపయోగపడుతుందని తెలియచేసారు. కోర్స్ నకు నమోదు చేసుకున్న ఔత్సాహికులయిన యువతీయువకులు, రైతులు మరియు మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ ఏ. ఎస్. పద్మావతమ్మ గారు ఆకాంక్షించారు. ఈ కోర్సులో మొక్కల ప్రవర్ధనా పద్ధతులు, నర్సరీలలో మొక్కల పెంపకం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర సస్యరక్షణ, నర్సరీల సందర్శన, మార్కెటింగ్ పద్ధతులు మొదలయిన అంశాల గురించి వివరంగా థియరీ మరియు ప్రాక్టీకల్స్ రూపంలో తరగతులు జరుగుతాయని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవి వివరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన డాక్టర్ ఎస్. సూర్యకుమారి, డీన్ పిజీ స్టడీస్‌బీ డాక్టర్ డి. ఆర్. సలోమి సునీత– డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్‌బీ డాక్టర్ డి.వి స్వామి– కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌బీ డాక్టర్ ఈ కరుణశ్రీ, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ విచ్చేసి శుభాకాంక్షలు తెలియచేసారు . ఈ సర్టిఫికెట్ కోర్సునకు కోర్స్ డైరెక్టర్ గా డాక్టర్ ఆర్.వి. సుజాత, డాక్టర్ టి. సుశీల, డాక్టర్ ఈ. పద్మ, డాక్టర్ టి. ఎస్ .కె. కె. కిరణ్ పాత్రో మరియు డాక్టర్ పి. వినయ్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.

# పేదలకు అండగా నిలబడే వైఎస్ఆర్సిపిని గెలిపించండి: నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల

అత్తిలి,మే 2 (రాయల్ జర్నలిజం):పేదలకు ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా ప్రతినిత్యం ప్రజలకు అండగా నిలబడే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల ఓటర్లను కోరారు. గురువారం తణుకు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావుతో అత్తిలి మండలంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఉమాబాల పాల్గొన్నారు. మంచిలి, ఆరవల్లి, స్కిన్నేరపురం, దంతుపల్లి, ఉనికిలి, లక్ష్మీనారాయణ పురం, ఈడూరు, కంచుమర్రు, కొమ్మర, పాలూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఉమాబాల మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా జగనన్న ప్రభుత్వంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి పేద కుటుంబాలకు ఆర్థికంగా చేదోడును అందించారన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న లక్ష్యంతో నాడు నేడు పేరుతో ప్రతి పాఠశాలను అభివృద్ధి చేశారని అలాగే విద్యార్థి తల్లిదండ్రులకు ఆర్థికంగా లబ్ధి చేకూరాలని అమ్మ ఒడి,విద్య దీవెన వంటి పథకాలను అందించి విద్యను ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం లో కార్పొరేట్ శక్తులకే పనులు జరిగేవని, కానీ జగనన్న పేదలు చేసుకునే పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి ఏ సంక్షేమ పథకం అయినా ఏ సమస్య వచ్చినా వాలంటరీ ద్వారా వారి ఇంటికి వచ్చి ఆ సమస్యలను పరిష్కరించేవారన్నారు. చంద్రబాబు కూటమితో జతకట్టి లేనిపోని అమలు కాని హామీలు ఇచ్చి ఏదోరకంగా అధికారంలోకి రావాలనుకుంటున్నాడన్నారు.ఆయన చరిత్ర చూస్తే ఎప్పుడు ప్రజలను మోసం చేయడమేనని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని సూచించారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో నడవలేని స్థితిలో ఉన్న అవ్వ తాతలకు ప్రతినెల ఒకటో తారీకు తెల్లవారకముందే వాలంటరీ ఇంటికి వచ్చి పెన్షన్ అందించారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మనమంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చి



అండగా నిలుస్తున్న జగనన్నను మనం గెలిపించుకోవాలని ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు పెంద్ర వీరన్న, ఎఎంసి చైర్మన్ బుద్ధరాతి భరణి ప్రసాద్, జడ్పిటిసి అడ్డాల జానకి, ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ పై బోయిన సత్యనారాయణ, ఇతర నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పాత్రికేయ మిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ శాంతి బద్రతలకు సాయుధ బలగాలు నిబద్ధతతో పని చేయాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 02 : సార్వత్రిక ఎన్నికలలో శాంతి భద్రతల పరిరక్షణకు నిష్పక్షపాతంగా, నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సాయుధ బలగాల అధికారులకు సూచించారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వహించేందుకు కేటాయించబడిన 3 టి.ఎస్.ఎస్.పి, 2 బి.ఎస్.ఎఫ్ బెటాలియన్ ల సాయుధ బలగాల అధికారులతో జిల్లా ఎస్పి గురువారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించి, జిల్లా నైసర్గిక, భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు, అసెంబ్లీ/ పార్లమెంట్ నియోజకవర్గాల వివరాలు, ప్రస్తుతం జిల్లాలోని పరిస్థితులు, ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధుల గురించి దిశానిర్దేశం చేసారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన ఓటు హక్కును ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని, సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉందనే భరోసాను వారిలో కల్పించాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి నగదు, మద్యం, ఇతర వస్తువులను వినియోగించే అవకాశం వుంటుంది కనుక వాటి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసేలా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుంటూ వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈవీఎం, వివిప్యాడ్ భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకొని 24 గంటల పాటు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నియమనిబంధనలు అనుసరిస్తూ ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల అనంతరం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్ధవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణం లో సార్వత్రిక ఎన్నికలు జరిగే విధంగా తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ సమావేశంలో బి.ఎస్.ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ లు అర్.కె.భారతి, జీ.డి.సంజయ్, తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్ లు టి.కాసిదాస్, సీతారాం, ఏమ్.శ్రీనివాసరావు, బాపట్ల ఏ.ఆర్ డి.ఎస్.పి ఏస్.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలేరమ్మ అమ్మవారి హుండీ రాబడి రూ 20,88,757



రాయల్ జర్నలిజం (కాకుమాను) మే 02 : ఈనెల 30వ తేదీన కొండపాటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం జరుగగా, తాత్కాలికంగా ఏర్పాటుచేసిన హుండీలను గురువారం బాపట్ల దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి శ్యామల అధ్యక్షతన లెక్కించారు. కుండీల ద్వారా గాని, పలు వేలంపాటల ద్వారా గాని లెక్కించగా రూ 20,88,757 రాబడి లభించిందని ఈవో బి సురేష్ బాబు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కంఠమనేని నరేష్ బాబు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల అభివృద్ధిని నిరంతరం కాంక్షించే వ్యక్తి కోనా రఘుపతి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 02 : రాష్ట్ర శ్రేయస్సు కోరేది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అయితే బాపట్ల నియోజకవర్గ ప్రజల అభివృద్ధిని నిరంతరం కాంక్షించే వ్యక్తి కోనా రఘుపతి అని రమాదేవి అన్నారు. తిరిగి మూడవ సారి హ్యాట్రిక్ విజయం కైవసం చేసుకోవాలనే కసి తో తిరిగి మరలా మూడవ సారి పోటీ చేస్తున్న బాపట్ల నియోజకవర్గ వైసిపి అభ్యర్ధి కోనా రఘుపతి తరపున గురువారం కోనా రమాదేవి మరియు కోడలు అపురూప పట్టణంలోని 31 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వార్డు లోని ప్రతి ఇంటికి తిరుగుతూ ఈ 5 సంవత్సరాల కాలం లో వైసిపి ప్రభుత్వం చేసిన సంక్షేమాలు, బాపట్ల ను కోనా రఘుపతి చేసిన అభివృద్ధిని వివరించారు. వీరికి వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కోనా రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కోరే గొప్ప నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అయితే ఆయన బాట లో నడుస్తూ బాపట్ల నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి నిత్యం ఆరాటపడే వ్యక్తి కోనా రఘుపతి అన్నారు. గతం లో ఎన్నడు లేని విధంగా బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేవలం కోనా రఘుపతి కే దక్కిందన్నారు. కేవలం బాపట్ల ను జిల్లాగా చేసుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చిన కోనా రఘుపతి ఆయన అనుకున్న కల నేరవేర్చుకున్నారన్నారు. అటువంటి నాయకుడికి మద్దతుగా నిలిచి తిరిగి గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని కోరారు. రమాదేవి మరియు అపురూప ల ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కార్యక్రమం లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏలూరికి రోజురోజుకు ఉప్పొంగుతున్న ప్రజాభిమానం



రాయల్ జర్నలిజం ( పర్చూరు ) మే 02 : పర్చూరు నియోజకవర్గం లో రోజురోజుకి ఎన్.డి.ఏ కూటమి అభ్యర్ధి ఏలూరి సాంభశివరావు ప్రజల మద్దతు కూడగాట్టుకుంటున్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా యద్ధనపూడి విచ్చేసిన ఏలూరి సాంభశివరావు ఆధ్వర్యంలో గొట్టిపాటి రాంబాబు సారధ్యంలో 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఏలూరి సాంభశివరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ భారీ విజయానికి ప్రతి ఒక్కరు కష్టపడాలన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు లాంటి మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి గా రావాలన్నారు. వైసిపి రాక్షస పాలనతో అని వర్గాల ప్రజలు విసుగు చెందారని, వారంతా మార్పును కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో ఆంధ్ర రాష్ట్రం అంధకారంలోకి వెళ్లింది



రాయల్ జర్నలిజం(కారంచేడు) మే 02 : కారంచేడు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ పర్చూరు ఉమ్మడి కూటమి అభ్యర్ధి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మరలా గెలిపించాలంటూ ప్రజలను కోరారు. టిడిపి గెలిస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం మరల టిడిపిని గెలిపించుకోవాలని అన్నారు. ఆకుపచ్చని పర్చూరు ఆధునిక పర్చూరు అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి అంధకారంలోకి వెళ్లిందని అన్నారు. సంక్షేమం పథకాల పేరుతో వైసిపి నాయకులు రాష్ట్రాన్ని దోచారని మండిపడ్డారు. పర్చూరు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కంభంపాటి నరేంద్ర, తెలుగు యువత నాయకుడు ఫ్లూటో చౌదరి ఏడవ వార్డు మెంబర్ పాతూరి ఆదిలక్ష్మి, పాతూరి శివరాం, విలేకర్ శీను, బోయిన శీను, బోడావుల గన్ను, యార్లగడ్డ సాయి కృష్ణ, బోడావుల రామచంద్రరావు, పేర్ని ఆంజనేయులు, యార్లగడ్డ సీతారామాంజనేయులు జాలయ్య, పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల కష్ట సుఖాల్లో అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీ మాత్రమె

- పర్చూరును మోడల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దుతా
- యద్ధనపూడిలో కూటమి అభ్యర్థి ఏలూరి ఎన్నికల ప్రచారం



రాయల్ జర్నలిజం ( పర్చూరు ) మే 02 : ప్రజల కష్ట సుఖాల్లో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పర్చూరు నియోజకవర్గ ఎన్.డి.యే కూటమి అభ్యర్ధి ఏలూరి సాంభశివరావు అన్నారు. కూటమి అభ్యర్ధి ఏలూరి సాంబశివరావు గురువారం యద్ధనపూడి లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో తెలుగు మహిళలు, వీర మహిళలు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు సాంభశివ రావుకు విజయహారతులు అందజేశారు. వేద పండితుల ఆశీర్వచనాలతో ఏలూరి సాంభశివ రావు కు ఘన స్వాగతం పలికారు. వైసిపి ప్రభుత్వ అరాచకాలకు దాష్టికమైన పరిపాలనకు విసిగి వేసారిన యద్దనపూడి గ్రామ సర్పంచ్ వలేరు రేణుక, వారి భర్త వలేరు బాల కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ రాయిపాటి శ్రీరామ్మూర్తి, వార్డు మెంబర్లు జాగర్లమూడి నాగేశ్వరరావు, నల్లమద్ది వెంకట్రావు గ్రామానికి చెందిన మరో 100 కుటుంబాలు గొట్టిపాటి రాంబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికి ఏలూరి సాంబశివరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏలూరి మాట్లాడుతూ దుర్మార్గపు అవినీతి పరిపాలన వల్ల సర్పంచుల హక్కులు హరించడం వల్ల పంచాయతీలకు వచ్చే నిధులను దారి మళ్లించిన ఈ ప్రభుత్వం వల్ల దగా చేయబడ్డ సర్పంచులు ప్రజలు ఏకమై ఈ దగా ప్రభుత్వాన్ని అంతముందించేందుకు మీ ఓటు తో ఇంటికి పంపించాలన్నారు ప్రజలందరూ అభివృద్ధిని మన భవిష్యత్తుని కోరుకునే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు రైతాంగం అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి రైతుల స్థితిగతులను మారుస్తామన్నారు. రాష్ట్రానికి పర్చూరులో ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి, సీనియర్ నాయకులు రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు తారక రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి వైసిపి ప్రభుత్వం దోపిడీ చేసింది



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 02 : బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ కప్పలవారి పాలెం, శీలంవారిపాలెం, సమ్మెట వారి పాలెం, పెరలి గ్రామాలలో విస్తృత ప్రచారం చేశారు. వెళ్లిన ప్రతిచోటా ప్రజలు వేగేశన నరేంద్ర వర్మ కి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారుతులిస్తూ, విజయతిలకాలను దిద్దుతూ వెళ్లిన ప్రతిచోటా ఆయనకు ఘణస్వాగతం పలికారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట తమ ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణ గురించి వివరించారు. స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు, సాగు నీరు, వీధిలైట్లు, పంట కాలువల నిర్వహణ, మురుగు కాలువల ప్రక్షాళన, మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. ప్రతి పేదింటి పిల్లలు ఉన్నత చదువులు చదివి, సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండాలనే సంకల్పంతో ఇంట్లో ఎంతమంది చదువుకున్నా సరే ప్రతి ఒక్కరికీ సంవత్సరానికి పదిహేను వేల రూపాయలు అందించి వారి భవిష్యత్తును తీర్చి దిద్దేలా చంద్రన్న అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. అదేవిధంగా వృద్ధులకు ప్రతి నెలా నాలుగు వేల రూపాయల ఫెంక్షన్, రైతులకు ఆర్థిక సాయంగా సంవత్సరానికి ఇరవై వేల రూపాయలను, ఆర్థిక సహాయం అందించనున్నామన్నారు. దివ్యాంగులకు ఆరువేల రూపాయలు ఇచ్చి వారిలో ఆత్మ స్థైర్యం నింపి ఆర్థికంగా ఆదుకోనున్నామన్నారు. అంతే కాకుండా ఎన్.డి.ఎ రూపొందించిన మేనిఫెస్టోతో పాటు, లోకల్ మేనిఫెస్టోతో ప్రజలకు ఎన్నడూ లేనంత లబ్ధి చేకూరు తుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ అనే తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజుగారు ప్రజలకు హామీ ఇచ్చారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను, అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. మాజీ శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన,మైనారిటీ వర్గాల జీవితాలు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఏర్పడిన సంకీర్ణ కూటమి వల్లే సాధ్యమన్నారు. బాపట్ల నియోజకవర్గంలో ప్రజల జీవితాల్లో అభివృద్ధి సంతరించు కోవాలంటే వేగేశన నరేంద్ర వర్మ లాంటి మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. డిల్లీ లెవెల్లో మన సమస్యలు పరిష్కరించు కోవాలంటే విద్యావంతుడైన తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని ఎంపీగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, బాపట్ల జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ, టీడీపి సంకీర్ణ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ సతీమణి తెన్నేటి శిరీష, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీజనల్ నాయకులు పార్టీ మారడం వలన నష్టం లేదు



రాయల్ జర్నలిజం( కర్లపాలెం ) మే 02 : రాష్ట్రం లోని ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని నల్లమోతువారి పాలెం ఎంపిటిసి సభ్యులు తాండ్ర సాంభశివ రావు ఒక ప్రకటనలో తెలిపారు. నల్లమోతు వారిపాలెం సెగ్మెంట్ లో తమ అవసరాలు పూర్తి చేసుకోవటం కోసం కొంతమంది ఐదు సంవత్సరాల పాటు వైసీపీలో శరణార్థులుగా వచ్చి అనేక రకాల పదవులు, ప్రయోజనాలు పొంది ఇప్పుడు ఎన్నికల సమయం లో పార్టీ ఫిరాయించి టీడీపీ లోకి వెళ్ళటం హేయమైన చర్య అన్నారు. వైసీపీ వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్న నాయకులకు ఇక్కడ జరిగిన అన్యాయం ఎంటో చెప్పగలరా అని ప్రశ్నించారు. టీడీపీ నుండి వైసీపీకి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు అన్ని విధాల న్యాయం చేయటానికి నిరంతరం కృషి చేశామన్నారు. కేవలం నలుగురు టీడీపీ నాయకులు తిరిగి టీడీపీ లో చేరినంత మాత్రాన వైసీపీ కి వచ్చిన నష్టం ఏమీలేదని, శాసనసభ్యులు కోనా రఘుపతి చేసిన అభివృద్ధి మరియు జగన్ మోహన్ రెడ్డి సిద్ధాంతాలను మెజారిటీ ప్రజల గుండెల్లో కోనా రఘుపతి మరియు జగన్ ఒహన్ రెడ్డే ఉన్నారన్నారు. గ్రామంలో 2019 శాసన సభ ఎన్నికల సమయంలో బలహీనంగా ఉన్న వైసీపీని జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను శాసనసభ్యులు కోనా రఘుపతి సారధ్యంలో సమర్ధవంతంగా నిత్యం ప్రజలలోకి తీసుకెళ్ళి, అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైసీపీ ని గ్రామంలో బలంగా తయారు చేశాం అనటానికి సాక్ష్యం 2021 లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికలలో 500 ఓట్ల భారీ మెజార్టీ రావటమే నిదర్శనం అని నొక్కి వక్కాణించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయం వ్యవస్థ ద్వారా గ్రామంలో వైసీపీని బలోపేతం చేసామనటంలో అతిశయెూక్తి లేదన్నారు. అరువు తెచ్చుకున్న కరువు నాయకులు మాత్రమే వైసీపీ నీ వీడి టీడీపీ లోకి వెళ్తున్నారు తప్పితే నిజమైన వైసీపీ క్యాడర్ మొత్తం అలాగే వైసీపీ కే కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గం లోని వైసీపీ పెద్ద నాయకులు కూడా ఇలాంటి సీజనల్ గా పార్టీలు మారే శరణార్థులు ను నమ్మి నిజమైన వైసీపీ నాయకులను దూరం చేసుకోవద్దని సూచించారు. బాపట్ల నియోజకవర్గంలో వైసీపీ జెండాను రెపరెపలాడించటానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఎంపీటీసీ తాండ్ర తెలియజేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న ఎండ తీవ్రత, వడగాల్పులు.. పిల్లలు, గర్భిణీ స్త్రీలు జాగ్రత్త తీసుకోవాలని హెచ్చరిక..

అమరావతి :రోజు రోజుకీ భానుడు భగభగ మండుతున్నాడు. తెలుగు రాష్ట్రాలు నిప్పులకొలిమిని తలపిస్తున్నాయి. ఎన్నడూ లేనంతగా రికార్డ్ స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదౌతున్నాయి.ఇప్పటికే 46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు మరో 4 రోజుల్లో 49కి చేరొచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. నెలాఖరు వరకు జాగ్రత్తగా ఉండాలని వైద్యశాఖలు కూడా హెచ్చరించాయి.ఎల్ నినో ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రోజుకో రికార్డు సృష్టిస్తున్నాయి. భానుడు నిప్పులు చెరుగుతుండటంతో ఎండ తీవ్రత మరింత పెరిగింది. తెలంగాణలో పలుచోట్ల 46 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏప్రిల్ 30వ తేదీ ఉష్ణోగ్రతల్లో పదేళ్ల కాలంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే 4 రోజుల్లో ఎండ తీవ్రత కొనసాగుతుందని, వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎండల తీవ్రత కారణంగా పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు బయటకు వెళ్లొద్దని వైద్యులు సూచిస్తున్నారు. వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. మంచినీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండుతున్నాయి. వేడి, ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. ఈ నెలలో 48 నుండి 49 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. వడగాల్పుల కారణంగా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు ఇళ్లలోంచి బయటకు రావొద్దని సూచిస్తున్నారు.

# సుప్రీం ఆదేశాలకు అనుగుణంగా ఎస్ఎల్‌యు ప్రోటోకాల్ సవరణ



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సింబల్ లోడింగ్ యూనిట్ల (ఎస్ఎల్‌యు) నిర్వహణ, స్టోరేజికి సంబంధించి వివరణాత్మక ప్రోటోకాల్‌ను భారత ఎన్నికల సంఘం బుధవారం ప్రకటించింది.ఎస్ఎల్‌యు అనేది వివిప్యాట్ లేదా పేపర్ ట్రయల్ మెషీన్లలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు, గుర్తులను అప్‌లోడ్ చేస్తుంది. ఇప్పటి వరకూ ఎస్ఎల్‌యులను స్థానిక ఎన్నికల అధికారులకు పోలింగ్‌కు ముందు బెల్ ఇంజినీర్లు లేదా ఎన్నికల కమిషన్ అధికారులు అందజేసేవారు. పోలింగ్ ముగిసిన ఒక రోజు తరువాత ఎస్ఎల్‌యులను వారు మళ్లీ స్వాధీనం చేసుకునేవారు. ఇటీవల సుప్రీంకోర్టు 'ఎన్నికల ఫలితాలు వెల్లడైన కనీసం 45 రోజుల పాటు ఎస్ఎల్‌యులను సీల్ చేసిన కంటైనర్‌లో భద్రపరచాలి, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎం)తో పాటు స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరచాలి' అని ఆదేశించిన సంగతి తెలిసిందే.ఈ ఆదేశాలకు అనుగుణంగా, మే 1 నుంచి ఎస్ఎల్‌యుల నిర్వహణ, స్టోరేజి కోసం కొత్త ప్రోటోకాల్స్ జారీ చేసినట్లు ఎన్నికల కమిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. సవరించిన ప్రోటోకాల్స్ ప్రకారం ఎస్ఎల్‌యుల నిర్వహణ, స్టోరేజి కోసం అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులను ఇసి ఆదేశించింది. తగిన సంఖ్యలో ఎస్ఎల్‌యు కంటైనర్లు (సాధారణంగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు నుంచి నాలుగు చొప్పున) సిద్ధంగా ఉంచుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. నూతన ప్రోటోకాల్స్ మే 1న లేదా ఈ తరువాత సింబల్ లోడింగ్ ప్రక్రియ చేపట్టిన అన్ని సందర్భాలకు వర్తిస్తుందని కమిషన్ స్పష్టం చేసింది.

# భారీ విధ్వంసం ముంగిట ప్రపంచం.. అణుయుద్ధం జరిగితే 72 నిమిషాల్లో 3 బిలియన్ల మంది మృతి?



న్యూఢిల్లీ : రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో నాటో దళాలు ప్రవేశించాయి. %ఖా%, ఫ్రెంచ్ మెరైన్ కమాండోలు నేరుగా ఉక్రెయిన్ యుద్ధంలోకి ప్రవేశించారని.. ఇప్పుడు NATO వైమానిక దళ పైలట్లు కూడా సైనిక కార్యకలాపాలను ప్రారంభించవచ్చని రష్యన్ ఇంటెలిజెన్స్ నివేదించింది.ఇది ప్రపంచ యుద్ధం ముందు ఉన్నదనే హెచ్చరిక అని అర్థం. అణు దాడికి రష్యా సన్నాహాలు పూర్తయ్యాయని రష్యా కోసం గూఢచర్యం చేస్తున్న జర్మన్ మిలటరీ అధికారి ఒకరు తెలిపారు. వ్లాదిమిర్ పుతిన్ ఎప్పుడైనా హైపర్‌సోనిక్ క్షిపణులతో అణు దాడికి ఆదేశాలు జారీ చేయవచ్చని చెప్పారు. అణుయుద్ధం మొదలైతే 72 నిమిషాల్లోనే భూమిపై 5 వేల అణు విస్ఫోటనాలు జరిగి ఊహకందని విధ్వంసం జరుగుతుందని భయాందోళన వ్యక్తం చేశారు.72 నిమిషాల్లో భూమి ఎలా కూలిపోతుందో అర్థం చేసుకోండి. రష్యా క్షిపణిని ప్రయోగించిన వెంటనే అది 25వ నిమిషంలో న్యూయార్క్ చేరుకుంటుంది. న్యూక్ మ్యాప్ అంచనాల ప్రకారం ఈ మొదటి దాడిలోనే 16 లక్షల మంది మరణిస్తే, 30 లక్షల మంది గాయపడతారు. దీని తరువాత భూమిపై అణు యుద్ధం 25 నుంచి 50 నిమిషాల్లో ప్రారంభమవుతుంది. ఐరోపాపై రష్యా దాడులు ప్రారంభమవుతాయి. అమెరికా, ఫ్రాన్స్‌లు కలిసి రష్యాపై అణుదాడులు చేయనున్నాయి. అమెరికా, బ్రిటన్‌లు కలిసి చైనాపై అణుదాడి చేయనుండగా చైనా కూడా ప్రతీకారం తీర్చుకుంటుందని పేర్కొన్నారు. రష్యా కూటమిలో ఉన్న ఉత్తర కొరియా కూడా అమెరికా, యూరప్‌లపై దాడికి దిగనుంది. 50వ నిమిషం నుంచి 72వ నిమిషం వరకు భారీ విధ్వంసం జరుగుతుంది. అంటే ఈ 22 నిమిషాల్లో భూమిపై 5,000 అణు విస్ఫోటనాలు జరగనట్లు అంచనా వేస్తున్నారు.

**న్యూక్లియర్ వార్**: ఎ సినారియో బుక్ ప్రకారం ఈ పేలుళ్లలో 300 కోట్ల మందికి పైగా మరణిస్తారు. 74,000 సంవత్సరాల క్రితం సుమత్రా అడవులలో అగ్నిపర్వత విస్ఫోటనం జరిగింది. అది అత్యంత వినాశకరమైనది. 74,000 సంవత్సరాల క్రితం సంభవించిన అగ్నిపర్వత విస్ఫోటనాన్ని టోబా సూపర్ ఎరప్షన్ అని పిలుస్తారు. ఈ విస్ఫోటనం 1,000 అణు బాంబుల శక్తితో కూడిన పేలుడుగా పరిగణించబడింది. ఆ సమయంలో 220 కోట్ల టన్నుల సల్ఫర్ డై ఆక్సైడ్ వాతావరణంలోకి వ్యాపించి భూమి గడ్డకట్టడం ప్రారంభించింది. ఇప్పుడు 5,000 అణు విస్ఫోటనాల కారణంగా 1,100 కోట్ల టన్నుల సల్ఫర్ డయాక్సైడ్ భూమి పర్యావరణాన్ని కప్పివేస్తుంది. ఈ దట్టమైన పొగ మేఘం వల్ల సూర్యరశ్మి భూమికి చేరదు. దీంతో భూమిపై అణు శీతాకాలం ప్రారంభమవుతుంది.

**'న్యూక్లియర్ వార్:** ఎ సినారియో' పుస్తకంలో ఈ విధ్వంసం 100 ఏళ్లపాటు కొనసాగుతుందని అంచనా వేసింది. రష్యా అణు దాడుల ముప్పును యూరప్ చాలా తీవ్రంగా పరిగణిస్తోంది. రష్యా కోసం గూఢచర్యం చేస్తున్న ఓ జర్మన్ సైనికుడు ఈ మేరకు సమాచారం ఇచ్చాడు. జర్మన్ భద్రతా ఏజెన్సీ జర్మన్ సాయుధ దళాల అధికారిని అరెస్టు చేసింది. ఆ అధికారి రష్యా గూఢచర్యానికి పాల్పడ్డారని ఆరోపించారు.

**జర్మనీపై అణుదాడి జరుగుతుందా?**

ఆ అధికారి డ్యూసెల్డార్ఫ్ కోర్టులో తన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. జర్మనీ గూఢచారి ప్రకారం.. రష్యా అణు విస్ఫోటనం చేయబోతోంది. త్వరలో జర్మనీపై అణుదాడి జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం యూరప్‌లోని అనేక దేశాలకు విస్తరించబోతోందని చెప్పారు. అధికారి కుటుంబం భద్రతకు హామీ ఇచ్చి రష్యా అతనిని తమ గూఢచారిగా మార్చుకుంది.జర్మన్ గూఢచారి నివేదిక ప్రకారం ఇప్పుడు నిజం బయటకు రావడం ప్రారంభమైంది, ఎందుకంటే ఉక్రెయిన్ వెలుపల కూడా రష్యన్ దాడులు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 30న చెక్ రిపబ్లిక్‌లోని వెర్బాటిమ్ ఆయుధాల డిపోలో పేలుళ్లు సంభవించాయి. ఈ పేలుళ్లకు రష్యా ఏజెంట్లు పాల్పడ్డారని చెక్ ఏజెన్సీ పేర్కొంది. ఐరోపాలో యుద్ధ విస్తరణ భయం వ్యాపిస్తోంది, అందుకే అమెరికా అణు సహకార కార్యక్రమంలో చేరడానికి పోలాండ్ కూడా దరఖాస్తు చేసుకుంది. అమెరికా అణ్వాయుధాలను త్వరలో పోలాండ్‌లో మోహరించవచ్చు. అంతేకాదు యూరోపియన్ యూనియన్ అణు సహకార బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందంలో యూరోపియన్ దేశాలకు చెందిన ఇంటెలిజెన్స్ అధికారులు ఉన్నారు. రష్యా అణు కార్యకలాపాలపై నిఘా ఉంచారు. ఉక్రెయిన్ యుద్ధం అణు విస్ఫోటనం అని ఐరోపా దేశాల గూఢచార సంస్థలు ఖచ్చితంగా చెబుతున్నాయి. ఇది జరిగితే అనూహ్యమైన విధ్వంసం ఖాయం.

# హిందూ వివాహం అంటే "పాటలు, డ్యాన్సులు" కాదు.. ఆచార వ్యవహారాలు ఉంటేనే చెల్లుబాటు..



అమరావతి : హిందూ వివాహ గొప్పతతాన్ని గుర్తిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేయడం వల్ల వివాహానికి రుజువు లభిస్తుంది, అయితే చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం వివాహానికి చట్టబద్ధత లభించదని జస్టిస్ నాగరత్న, అగస్టిన్ జార్జ్ మహిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.సెక్షన్ 7 చెల్లుబాటు అయ్యే హిందూ వివాహ వేడుక ఆవశ్యకతను నొక్కి చెబుతుందని కోర్టు పేర్కొంది. హిందూ వివాహం చెల్లుబాటు కావాలంటే, ఆ పెళ్లి తగిన ఆచారాలు, వేడుకతో నిర్వహించాలని కోర్టు నొక్కి చెప్పింది. సప్తపది(పవిత్రమైన అగ్ని చుట్టూ ఏడు అడుగులు) వంటి ఆచారాలు వివాదాల సమయంలో రుజువుగా అవసరమని ధర్మాసనం పేర్కొంది. సరైన వివాహ వేడుకలు జరగకుండా ఇద్దరు పైలెట్ల జంట విడాకులు కోరిన కేసులో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో వారి విడాకుల ప్రక్రియను మరియు భర్త మరియు అతని కుటుంబ సభ్యులపై నమోదైన కట్నం కేసును కూడా రద్దు చేసింది.హిందూ వివాహం అనేది పవిత్రమైన మతకర్మ అని పేర్కొంది. వివాహం అనేది పాటలు-డ్యాన్స్, భోజనం వంటి వాటి కోసం జరిగే కార్యక్రమం కాదని వ్యాఖ్యానించింది. హిందూ వివాహం భారత సమాజంలో గొప్ప విలువలను కలిగిన సంస్థగా ఉందని, అందువల్ల యువతీయువకులు వివాహ వ్యవస్థలోకి ప్రవేశించే ముందు దాని గురించి లోతుగా తెలుసుకోవాలని కోరుతున్నట్లు కోర్టు చెప్పింది. పెళ్లి అనేది పాటలు, డ్యాన్సులు, భోజనం లేదా ఒత్తిడి ద్వారా కట్నం, బహుమతుల్ని డిమాండ్ చేయడం కాదని సుప్రీంకోర్టు చెప్పింది. వివాహం అనేది లావాదేవీ కాదని, ఇది ఒక గంభీరమైన పునాది అని, భవిష్యత్తులో అభివృద్ధి చెందుతున్న కుటుంబానికి భార్యభర్తల హోదాను పొందే స్త్రీ, పురుషుల మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తుందని, ఇది భారతీయ సమాజంలో ఒక లక్షణంగా పేర్కొంది.హిందూ వివాహచట్టంలోని సెక్షన్ 8 ప్రకారం హిందూ వివాహ రిజిస్ట్రేషన్ వల్ల వివాహానికి రుజువు లభిస్తుందని, కానీ చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం వివాహానికి చట్టబద్ధత లభించందని ధర్మాసనం పేర్కొంది. చట్టబద్ధత కోసం వివాహంలో జరిగే ఆచారాలు, వేడుకలు అవసమని చెప్పింది.

# ఆ నాలుగు నియోజకవర్గాల్లో జగన్ సైలెంట్ ఆపరేషన్...!



అమరావతి : ఏపీలో ఎన్నికల సమరం పతాక స్థాయికి చేరింది. ప్రచారం హోరా హోరీగా సాగుతోంది. ఈ సారి గెలుపు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. కూటమి ముఖ్య నేతలు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ఎన్నికల ఫలితం పైన ఉత్కంఠ కనిపిస్తోంది.సీఎం జగన్ పార్టీలోని ముఖ్య నేతలకు కీలక నియోజకవర్గాల బాధ్యతలను అప్పగించారు. ప్రత్యేకించి నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జగన్ సైలెంట్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. అక్కడ గ్రౌండ్ రిపోర్ట్ ఆసక్తి కరంగా మారుతోంది.

**జగన్ సైలెంట్ ఆపరేషన్ :** ముఖ్యమంత్రి జగన్ ఈ సారి ఎన్నికల్లో కూటమి ముఖ్య నేతలు పోటీ చేస్తున్న నాలుగు నియోజకవర్గాల పైన ఫోకస్ చేసారు. చంద్రబాబు, బాలయ్య పోటీ చేస్తున్న కుప్పం..హిందూపురం బాధ్యతలను పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి కేటాయించారు. పవన్ పోటీ చేస్తున్న పిఠాపురంలో వ్యవహారాలను మిథున్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరిలో పార్టీ గెలుపును ఆర్కే ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ప్రస్తుతం ప్రచారం తీరు తెన్నులు..మేనిఫెస్టో తరువాత క్షేత్ర స్థాయి పరిస్థితుల ..మిగిలిన పది రోజుల కార్యాచరణ పై పార్టీ ముఖ్య నేతలతో జగన్ సమీక్షిస్తున్నారు. అందులో భాగంగా ఈ నాలుగు నియోజకవర్గాల్లో జగన్ ప్రచార సభల పైన షెడ్యూల్ ఖరారు చేయనున్నారు.

**హిందూపురంలో ప్రచారం :** కుప్పంలో చంద్రబాబు ఓడిపోతారంటూ చాలా రోజులుగా వైసీపీ ముఖ్య నేతలు ప్రచారం చేస్తున్నారు. జగన్ సైతం కుప్పంతో సహా వై నాట్ 175 అంటూ నినదిస్తున్నారు. అక్కడ భరత్ ను అభ్యర్థిగా ప్రకటించి ప్రతీ ఇంటికి చేరువయ్యేలా ప్రణాళికలు అమలు చేసారు. అయితే, చంద్రబాబు సైతం కుప్పంలో కౌంటర్ స్ట్రాటజీ అమలు చేస్తున్నారు. మంత్రి పెద్దిరెడ్డి తన నియోజకవర్గం కంటే కుప్పం పైనే ఎక్కువగా కసరత్తు చేస్తున్నారు. అదే విధంగా హిందూపురం నుంచి బాలయ్య మీద దీపికను బరిలోకి దింపారు. ఈ నెల 4న హిందూపురంలో జగన్ రోడ్ షో ఏర్పాటు చేసారు. అక్కడ సామాజిక వర్గాల సమీకరణాలే ఈ సారి గెలుపులో కీలకం కానున్నాయి. టీడీపీకి కంచుకోటగా ఉన్న హిందూపురంతో పాటుగా కుప్పంలో పార్టీ గెలుపు పెద్దిరెడ్డికి సవాల్ గా మారుతున్నాయి.

**నాలుగు నియోజకవర్గాలపై గురి :** ఇక..పవన్ పోటీ చేస్తున్న పిఠాపురం వైపు అందరి చూపు నెలకొంది. అక్కడ వైసీపీ నుంచి వంగా గీత పోటీ చేస్తున్నారు. ఈ సారి గెలుపు పవన్ కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. వర్మ పైన భారం పెట్టారు. వైసీపీ సైలెంట్ ఆపరేషన్ కొనసాగుతోంది. సామాజిక సమీకరణాలను పక్కగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్దం చేసారు. మంగళగిరిలో లోకేష్ పోటీ చేస్తున్నారు. అక్కడ స్థానికత, బీసీ సీటు నినాదంతో పాటుగా స్థానికంగా సామాజిక లెక్కల ఆధారంగా వైసీపీ ముందుకు వెళ్తోంది. మంగళగిరి, పిఠాపురంలో ప్రచారం ముగింపు చివరి రెండు రోజుల్లో జగన్ సభలు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ నియోజకవర్గాలకు సంబంధించి జగన్ ఎలక్షనీరింగ్ పైన పార్టీ ముఖ్య నేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. దీంతో..ఈ నియోజకవర్గాల్లో ఫలితం పైన ఆసక్తి పెరుగుతోంది.

# ఏపీలో జోరుగా పెన్షన్ల పంపిణీ..! హైబ్రిడ్ మోడ్ లో..




అమరావతి : ఏపీలో ఈ నెల పెన్షన్ల పంపిణీ ప్రారంభమైంది. ఓవైపు ఈసీ ఆదేశాలు, మరోవైపు జనం ఇబ్బందులు అన్నీ వెరసి.. సజావుగా పెన్షన్ల పంపిణీ సాగిపోతోంది. ఆధార్ తో బ్యాంక్ ఖాతా లింక్ అయిన వారికి వారి అకౌంట్లలో పెన్షన్లు జమ చేస్తున్నారు.లేని వారికి ఇళ్ల వద్దే సచివాలయ సిబ్బంది పంపిణీ చేసేస్తున్నారు. దీంతో ఈసారి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. ఈ వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు అందిస్తున్నారు.నిన్న మేడే సందర్భంగా పెన్షన్ల పంపిణీలో ఇబ్బందులు తలెత్తాయి. బ్యాంకు ఖాతాలకు పెన్షన్లు జమ కాకపోవడం, ఇళ్ల వద్ద కూడా పంపిణీ కాకపోవడంతో పెన్షన్ దారుల్లో ఆందోళన నెలకొంది. కానీ ఇవాళ మాత్రం పెన్షన్ల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో పెన్షన్ల పంపిణీ కోసం సిబ్బంది సిద్ధమయ్యారు. ఉదయం నుంచీ ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సాగుతోంది. ఇప్పటి వరకూ 12లక్షల 82 వేల 955 మందికి ఇంటింటికి పెన్షన్ పంపిణీ పూర్తి చేసినట్లు అధికారులు ప్రకటించారు.రేపటిలోగా మొత్తం 16 లక్షల57 వేల 361 మందికి ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆధార్ తో బ్యాంక్ ఖాతా లింక్ అయిన వారికి కూడా బ్యాంకుల్లో నగదు జమ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు 44 లక్షల 76 వేల 312 మంది ఖాతాల్లో నగదు జమ చేశారు. మొత్తం 48 లక్షల 92 వేల 503 మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి కాసేపట్లోగా నగదు జమ అవుతుందని అధికారులు చెప్తున్నారు.

# ఆయన సీఎం కాకముందే మాకు సీక్రెట్ డీల్ కుదిరింది, గాలి జనార్ధన్ రెడ్డి బాంబు !



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల వేడి రాజుకోవడంతో పాటు రాజకీయ నేతల నుంచి ఆరోపణలు, ప్రత్యారోపణలు ఎక్కువయ్యాయి. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో సిద్ధరామయ్య నాతో బేరసారాలు సాగించారని కొప్పళ జిల్లా గంగావతి ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్ రెడ్డి బాంబు పేల్చారు.సిద్ధరామయ్య సీఎం కాకముందే మా మధ్య డీల్ కుదిరిందని గాలి జనార్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.మాజీ మంత్రి జనార్ధన్ రెడ్డి గంగావతిలో మీడియాతో మాట్లాడుతూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కామన్ ఫ్రెండ్ ద్వారా బేరసారాలు సాగించారన్నారు. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు జరగకముందే, సిద్ధరామయ్య సీఎం కాకముందే మా ఇద్దరి మధ్య డీల్ కుదిరిపోయిందని గాలి జనార్ధన్ రెడ్డి అన్నారు. తాను స్థాపించిన కేఆర్పీపీ పార్టీ పది ఎమ్మెల్యే సీట్లు గెలిస్తే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తన మద్దతు అడిగారని గాలి జనార్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇక్బాల్ అన్సారీకి ఏది తలో, ఏది తోకో తెలీదని గాలి జనార్ధన్ రెడ్డి వ్యంగంగా అన్నారు. హెచ్ఆర్. శ్రీనాథ్, మల్లికార్జున నాగప్ప తనకు బుక్కైపోయారని మొదట అందరూ అనుకున్నారని, అయితే తనకు బుక్కైయ్యింది సిద్ధరామయ్య అని గాలి జనార్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గంగావతి, బళ్లారి అసెంబ్లీ ఎన్నికల్లో సిద్ధరామయ్య ప్రచారం చెయ్యడానికి ఒక్కసారికూడా రాలేదని, ఆ విషయం గమనిస్తే మాధ్య అసెంబ్లీ ఎన్నికలకు ముందే చర్చలు జరిగాయని అర్థం అవుతోందని గాలి జనార్ధన్ రెడ్డి అన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందే సిద్ధరామయ్య, తాను గతాన్ని మరిచిపోయేలా కామన్ ఫ్రెండ్ ద్వారా డీల్ కుదుర్చుకున్నానని గాలి జనార్ధన్ రెడ్డి బాంబు పేల్చారు. ఇప్పటికే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నాతో ఒప్పందం చేసుకుని గంగావతి, బళ్లారిలో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం చెయ్యడానికి రాలేదని, ఇటీవల గంగావతిలో మాట్లాడిన సిద్ధరామయ్య గౌరవనీయులైన జనార్ధన్ రెడ్డి గారు అని బహిరంగంగా మాట్లాడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, సిద్ధరామయ్య చాలా సంస్కారవంతుడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గాలి జనార్ధన్ రెడ్డి కొనియాడారు.ఇక్బాల్ అన్సారీకి ఎవరు అన్నా గౌరవం లేదు, అతనికి పిచ్చి పట్టిందని, ఓ సదస్సులో ఇక్బాల్ నా గురించి మాట్లాడేందుకు వెళ్లి తన పార్టీ సభ్యులతో గొడవకు దిగాడని గాలి జనార్ధన్ రెడ్డి ఆరోపించారు. హెచ్.ఆర్.శ్రీనాథ్ చేసిన పనులకు ముఖ్యమంత్రికే మింగుడు పడలేదని, హెచ్.ఆర్. శ్రీనాథ్ అంత బలవంతుడని తనకు ఎప్పుడూ తెలియదని, ఎవరు అడ్డుపడినా హెచ్.ఆర్. శ్రీనాథ్ మాత్రం అతని నోటికి బ్రేకులు వెయ్యలేదని, ఆ సమయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య లేచి నిలబడి పరువు కాపాడండి అని స్వయంగా అన్నారని గాలి జనార్ధన్ రెడ్డి చెప్పారు. ఇక్బాల్ అన్సారీకి సంస్కారం లేదని, అతను ఓ పిచ్చోడు అని గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు.

# పవన్ కళ్యాణ్ కు మద్దతుగా.. మరో టాలీవుడ్ హీరో ప్రచారం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలతో పాటు జరగనున్నాయి. మే 13 ఈ ఎన్నికల పోలింగ్ జరగనుండగా.. తెలుగు రాష్ట్రాల ప్రజల చూపు ప్రస్తుతం పిఠాపురంపై పడింది.దేశ రాజకీయాలు ఒక ఎత్తు అయితే ప్రస్తుతం పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపు ఒక ఎత్తుగా మారింది. 2019 ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసి ఓడిపోయిన పవన్ కళ్యాణ్ ఈ సారి టీడీపీతో పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. అలాగే ఏపీ ఎన్నికల్లో చంద్రబాబుతో కలిసి పవన్ స్టార్ క్యాంపైనర్ గా నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న పవన్ కళ్యాణ్ కు మద్దతుగా టాలీవుడ్ యాక్టర్లు కదం తొక్కుతున్నారు.ఇందులో భాగంగా మొదట జబర్దస్త్ నటులు, ఆది, గెటప్ శ్రీను, ఆటో రాంప్రసాద్, చంటి, రాజు, వంటి వారు ప్రచారం చేశారు.అలాగే సీరియల్ యార్టర్లు సైతం ప్రచారంలో పాల్గొంటున్నారు. నాగబాబు తనయుడు హీరో వరుణ్ తేజ్ రెండు రోజుల పాటు పిఠాపురంలో తన బాబాయ్ కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

# తెలుగు కుటుంబ దాతృత్వం, సెయింట్ జోసెఫ్ చిల్డ్రన్ హాస్పిటల్ ఫౌండేషన్‌కి 50 మిలియన్ డాలర్ల విరాళం



అమరావతి : ఫ్లోరిడాలోని టంపాలో ఓ తెలుగు కుటుంబం దాతృత్వం చరిత్ర సృష్టించింది. టంపాలో సెయింట్ జోసఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఫౌండేషన్‌కు తెలుగువారైన పగిడిపాటి కుటుంబం 50 మిలియన్ డాలర్లను విరాళంగా అందించింది. ఇంత పెద్ద మొత్తం విరాళంగా ప్రకటించి అమెరికాలో ఉండే యావత్ తెలుగువారంతా గర్వపడేలా చేసినందుకు నాట్స్ ప్రత్యేకంగా పగిడిపాటి కుటుంబాన్ని అభినందించింది. అమెరికాలో ప్రముఖ వైద్యులు డాక్టర్ పగిడిపాటి దేవయ్య, రుద్రమ్మల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పగిడిపాటి కుటుంబం 50 మిలియన్ డాలర్లను విరాళంగా ఇవ్వడం అమెరికాలో చర్చనీయాంశంగా మారింది. పగిడిపాటి కుటుంబంలోని సిద్ధార్థ, అమీ, రాహుల్, నేహా, సృజని, అర్జున్, ఇషాన్, ఆరియా, అరెన్ వీరందరూ కలిసి ఇచ్చిన ఈ విరాళం ఫ్లోరిడాలోని టంపాలో ఆరోగ్య సంరక్షణకు ఇప్పటివరకు ఇచ్చిన అతి పెద్ద విరాళాల్లో ఇది ఒక్కటిగా నిలిచి చరిత్ర సృష్టించింది. ఈ విరాళం ద్వారా సెయింట్ జోసెఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో కొత్త పీడియాట్రిక్ సదుపాయం అభివృద్ధికి దోహదపడుతుంది. పిల్లల కోసం అత్యాధునిక ఆరోగ్య సంరక్షణను మరింత పెంచే వ్యూహంలో భాగంగా ఈ విరాళాన్ని ఇవ్వడం హర్షించదగ్గ విషయం. పగిడిపాటి కుటుంబ దాతృత్వానికి గుర్తింపుగా, కొత్త పిల్లల ఆసుపత్రికి పగిడిపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎట్ సెయింట్ జోసెఫ్ అని పేరు పెట్టనున్నారు. డాక్టర్ రుద్రమ, దేవయ్యలు నాట్స్‌తో పాటు అనేక ఇతర సేవా సంస్థలకు తమ మద్దతు అందిస్తున్నారు. ఇదే స్ఫూర్తితో మన అమెరికాలో తెలుగువారు అద్భుత విజయాలు సాధించి సేవా రంగంలో కూడా ముందుండాలని నాట్స్ అకాంక్షిస్తోంది. పగిడిపాటి రుద్రమ్మ, దేవయ్య మరిన్ని విజయాలు సాధించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని నాట్స్ కోరుకుంటుంది.

# గన్నవరంలో 10,500 లీటర్ల మద్యం ధ్వంసం



అమరావతి :గన్నవరం నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు రాజకీయ పార్టీ నేతలు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన మద్యాన్ని ఇటీవల పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామంలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో పట్టుబడిన 58032 మద్యం బాటిళ్లను పోలీసులు బుధవారం ధ్వంసం చేశారు. ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిపై జరిగిన బాటిల్స్ ధ్వంసం కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అద్నాన్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ %డ% గన్నవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, నూజివీడు డీఎస్పీ జయ సూర్య తదితరులు పాల్గొన్నారు. పట్టుబడిన 1230 క్వాటర్ బాటిల్స్ కేసులను జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై ఉంచి రోడ్డు రోలర్ తో ధ్వంసం చేశారు. అధిక వేడిమి కారణంగా బాటిల్స్ ధ్వంసం చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. దీంతో ఫైర్ సిబ్బంది సకాలంలో మంటలను ఆర్పివేశారు. ఈ వ్యవహారంపై జిల్లా ఎస్పీ అస్మి మాట్లాడుతూ ఆత్కూరు పోలీసులకు అందిన సమాచారం మేరకు మామిడి తోటలో మద్యం బాటిల్ నిల్వ చేశారని తెలపడంతో హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు నవీన్ నరసింహమూర్తి, ఆత్కూరు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారన్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను ధ్వంసం చేసేందుకు అధికారిక అనుమతి తీసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మద్యం కేసుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించామని, గోవా ప్రాంతానికి చెందిన రాయల్ గ్రాండ్ పేరుతో ఈ మద్యం బాటిల్స్ ఉన్నట్లు గుర్తించామన్నారు. తదుపరి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కె.పి. వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది.

# కడుపు కాలిన తండ్రి.. కొడుకులు పట్టించుకోవట్లేదని ఆస్తిని కొండగట్టు అంజన్న పేరున రాశాడు..



హైదరాబాద్ : కొడుకు పుట్టగానే వారసుడు వచ్చాడని మురిసిపోతారు తల్లిదండ్రులు. తమ ఇంటిపేరు నిలబెడతాడని నలుగురికి చెప్పుకుని తెగ సంతోషపడుతారు. ఆకాశాన్నంటేలా సంబరాలు జరుపుతారు. తమకు తిండికి ఉన్నా లేకపోయినా వాడికి మాత్రం పంచభక్ష పరమాన్నాలు పెట్టేందుకు ప్రయత్నిస్తారు. తమ కడుపు మాడ్చుకుని కొడుకును పెద్ద చదువులు చదివిస్తారు. వాడికి ఉద్యోగమొస్తే తమను సుఖపెడుతాడని కలలు కంటారు. వెంటనే పెళ్లి చేస్తే ఓ పని అయిపోతుందని ఆరాటపడుతారు. కానీ అక్కడే అసలు కథ మొదలు అవుతుంది. కొడుకు మరొకడు అయిపోతాడు. కన్న తల్లిదండ్రులను పట్టించుకునే టైమ్ లేనట్లుగా బిహేవ్ చేస్తాడు. కనీసం పట్టెడన్నం కూడా పెట్టేందుకు చేతులు రాని పరిస్థితికి వచ్చేస్తాడు. ఇక ఇద్దరు కొడుకులు ఉంటే సరే సరి.. తల్లిదండ్రులకు నువ్వు తిండి పెట్టు అంటే నువ్వు ఎందుకు పెట్టవని గొడవ పడతారు. పస్తులు ఉంచుతారు. కానీ ఆస్తిని పంచుకునేందుకు మాత్రం ముందుంటారు. అయితే ఇలాంటి పరిస్థితి ఎదురైన ఓ తండ్రి తీసుకున్న నిర్ణయం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం అల్లీపూర్‌కు చెందిన బాలయ్య.. కనిపెంచిన కుమారులు తిండి కూడా పెట్టట్లేదని మనస్తాపానికి గురయ్యాడు. తీవ్రవేదనతో కొండగట్టు అంజన్న సన్నిధికి చేరి.. ఆయనకే ఆస్తి మొత్తం సమర్పించాలని నిర్ణయించుకున్నాడు. ఆలయం హుండీలో ఆస్తి పత్రాలు వేసేందుకు వెళ్లాడు. కానీ అలా కాకుండా చట్టపరంగా ఈ ప్రాసెస్ జరగాలని చెప్పారు పూజారులు. దీంతో ఇందుకు ఏర్పాట్లు చేయాలని బాలయ్య అధికారులను కోరాడు.

# తెలంగాణలో వాలంటీర్ వ్యవస్థ.. మంత్రి కోమటిరెడ్డి సంచలన ప్రకటన

నల్లగొండ : ప్రజల సంక్షేమార్గం తన నియోజకవర్గంలో వాలంటరీ వ్యవస్థను తీసుకువస్తానని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం జగన్ తీసుకొచ్చిన వాలంటరీ వ్యవస్థను నల్గొండ నియోజకవర్గంలో ఎన్నికల తర్వాత ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేసి, ఆ వాలంటీర్లకు ప్రతినెల రూ. 5వేలు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా చెల్లిస్తామన్నారు. గ్రామ వాలంటీర్లను సమన్వయం చేసేలా మండల స్థాయిలో కూడా వాలంటీర్‌ను నియమిస్తామన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో కూడా ఇదే వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. నిరుపేదకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలన్నీ లబ్దిదారులకు ఇంటికి చేర్చేలా వాలంటీర్లు పనిచేస్తారన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన వాళ్లందర్నీ కోఆర్డినేషన్ చేయడానికి నియోజకవర్గంలోని తన క్యాంపు కార్యాలయంలో, సచివాలయంలో తన చాంబర్లో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన మీ అందరి రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తానన్నారు.

# మేనిఫెస్టోకు టీడీపీ, జనసేననే ప్రాతినిధ్యం.. బీజేపీ కాదు: పురంధేశ్వరి



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు మంగళవారం విడుదల చేసిన మేనిఫెస్టోలో టీడీపీ, జనసేన మాత్రమే ఎన్నికల వాగ్దానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని, బీజేపీని కాదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు డి.పురంధేశ్వరి స్పష్టం చేశారు. 2018లో ఆమోదించిన రాయలసీమ డిక్లరేషన్‌కు కూడా బీజేపీ కట్టుబడి ఉందని, ఇందులో కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేయడంతో పాటు నగరాన్ని ఆంధ్రప్రదేశ్‌కు రెండవ రాజధానిగా చేయడానికి కూడా కట్టుబడి ఉందని పురంధేశ్వరి చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, విభేదాలు ఏమైనా ఉంటే వాటిని తొలగించేందుకు రాష్ట్రంలో మండల స్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ సభ్యులతో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. టీడీపీ, జనసేనల మధ్య ఉమ్మడి మేనిఫెస్టో ఉందని తాము పదే పదే చెబుతున్నామని, ఎందుకంటే వారు మూడు లేదా నాలుగు నెలల క్రితమే కూటమిలోకి వచ్చారు, మేము వారితో చేరడానికి ముందే వారి మేనిఫెస్టో సిద్ధంగా ఉందని ఆమె మంగళవారం పిటిఐకి చెప్పారు. బీజేపీ జాతీయ స్థాయిలో తన మేనిఫెస్టోను విడుదల చేసిందని, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత, మూడు పార్టీలు కలిసి కూర్చుని, కాషాయ పార్టీ విధాన పత్రాన్ని ఇతరులలో ఎలా చేర్చాలనే దానిపై పనిచేస్తాయని బీజేపీ నాయకురాలు చెప్పారు. 'సూపర్ సిక్స్' వాగ్దానాలు, అనేక ఇతర సంక్షేమ-కేంద్రీకృత పథకాలతో కూడిన ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల ఎన్నికల మేనిఫెస్టోను టీడీపీ అధినేత ఎన్ చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. జాతీయ స్థాయి మేనిఫెస్టోను తమ బ్యానర్‌తో విడుదల చేసిన బీజేపీ.. రాష్ట్రంలో ప్రతిపక్ష కూటమి మేనిఫెస్టోకు పూర్తి సహకారం అందజేస్తుందని టీడీపీ అధిష్ఠానం పేర్కొంది. అయితే, మేనిఫెస్టోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రం ప్రస్తుతంగా లేకపోవడంతో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసింది. ప్రతిపక్షాల మేనిఫెస్టోపై వైఎస్ఆర్‌సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్పందిస్తూ.. మేనిఫెస్టోలో ప్రధాని మోదీ ఫోటో లేకపోవడంతో వాగ్దానాలు అమలుకు నోచుకోలేవని నిరూపిస్తోందన్నారు. పురంధేశ్వరి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మతం ఆధారంగా రిజర్వేషన్‌లకు బీజేపీ వ్యతిరేకమని, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదే జరుగుతుందని అన్నారు. 2018లో బీజేపీ తీసుకొచ్చిన రాయలసీమ డిక్లరేషన్‌కు తమ పార్టీ కట్టుబడి ఉందని ఆమె అన్నారు. "మాకు ప్రభుత్వం వచ్చి తీర్మానం చేసిన తర్వాత, పార్టీ దానికి అండగా నిలుస్తుంది. కర్నూలులో బెంచ్ పెట్టాలని చెప్పాం. కర్నూలులో హైకోర్టు కావాలని మేం చెప్పాం కానీ, ఈరోజు వైఎస్సార్‌సీపీ మాట్లాడినట్లు మేం ఎప్పుడూ జ్యుడీషియల్ క్యాపిటల్ గురించి మాట్లాడలేదు.. ఒకసారి దానికి కట్టుబడి ఉన్నాం" అని ఆమె అన్నారు. ఈ డిక్లరేషన్‌లో హైకోర్టు ఏర్పాటు, కర్నూలును రాష్ట్ర రెండో రాజధానిగా చేయడంతో పాటు 16 అంశాల ఎజెండా ఉంది. మూడు రాజధానుల ఏర్పాటుకు అనుకూలమని జగన్ ప్రభుత్వం పదే పదే చెబుతోందిబీ విశాఖపట్నం, కర్నూలు, అమరావతి. అయితే రాష్ట్ర ప్రభుత్వ ఎత్తుగడను కోర్టులు మొగ్గలోనే తుంచివేయడంతో ప్రస్తుతం న్యాయపరమైన చిక్కుల్లో పడింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పనితీరుపై, ఎన్డీఏ అవకాశాలు బాగానే ఉన్నాయని, అధికారంలోకి వస్తుందని ఆశిస్తున్నట్లు బీజేపీ నాయకురాలు అన్నారు.

# పైనుంచి చూస్తే టమాటా పెట్టెలే.. లోపల చెక్ చేయగా...



న్యూఢిల్లీ : కంత్రీలు.. జగజ్జంత్రీలు.. క్రైమ్ చేయడానికి వీలు చాలా క్రియేటివిటీ వాడుతున్నారు. పోలీసులను మాయ చేసేందుకు పుష్ప రేంజ్ ఐడియాలతో రెచ్చిపోతున్నారు. ఎన్నికల వేళ అధికారుల తనిఖీలు విస్తృతం చేయడంతో వీళ్ల నక్కజిత్తులు పారడం లేదు. తాజాగా.. తెలంగాణ నుంచి.. పెద్ద మొత్తంలో లిక్కర్ అక్రమ రవాణాకు యత్నించిన నిందితులను సెబ్ పోలీసుల అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. తుళ్లూరుకు చెందిన పూర్ణచంద్రరావు, గుంటూరుకు చెందిన రామమోహన్‌రావు.. తెలంగాణ నుంచి లిక్కర్ తెచ్చి.. ఆంధ్రాలో అమ్ముకోవాలని ప్లాన్ చేశారు. రామమోహన్‌రావు.. తన లారీతో స్నేహితుడైన శ్రీనివాసరావును తీసుకుని తెలంగాణ వెళ్లాడు. అక్కడ భారీ మొత్తంలో లిక్కర్ కొనుగోలు చేసి.. టమాటా బాక్సుల పెట్టి.. లోపల కనపడకుండా లిక్కర్ సీసాలు అమర్చారు. రామమోహన్‌రావు పై గతంలో కూడా లిక్కర్ అక్రమ రవాణా కేసులు ఉన్నాయి. అందుకే హైవేలపై కాకుండా.. రూరల్ ప్రాంతాల గుండా మద్యాన్ని తీసుకెళ్లేందుకు యత్నించారు. అయితే.. ప్రత్తిపాడు సెబ్ సీఐ మాధవికి వీరి గురించి పక్కా సమాచారం వచ్చింది. ఏప్రిల్ 28న రాత్రి.. అధికారులు, సిబ్బంది వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడు వద్ద కాపు కాశారు. లారీని ఆపి చెక్ చేస్తుంటే టమాటా తీసుకెళ్తున్నామంటూ బుకాయించారు. లోతుగా చెక్ చేయడంతో మద్యం బయటపడింది. లారీలోని 133పెట్టెల్లో ఉన్న రూ. 8.02లక్షల విలువైన 6,376 లిక్కర్ సీసాలను పోలీసులు సీజ్ చేశారు. రామమోహన్‌రావు, శ్రీనివాసరావులను అరెస్టు చేశామని.. పూర్ణచంద్రరావుతో పాటు తెలంగాణలో నిందితులకు లిక్కర్ అమ్మిన హనుమంతరావునూ అరెస్టు చేయాల్సి ఉందన్నారు.

# మాల్దీవుల్లో పెరుగుతున్న మతోన్మాదం.. ఇద్దరు భారతీయులు, ఇజ్రాయిల్ యువతిపై దాడి..



న్యూఢిల్లీ : ద్వీపదేశం మాల్దీవుల్లో క్రమంగా ఇస్లామిక్ రాడికలైజేషన్ పెరుగుతోంది. ఇటీవల పలు పరిణామాలు ఆ దేశంలో పెరుగుతున్న మతోన్మాదాన్ని సూచిస్తున్నాయి. భారత్ అంటే తీవ్ర వ్యతిరేకతతో పాటు ఇజ్రాయిల్‌పై ఆ దేశం ఆగ్రహంతో ఉంది. గాజా యుద్ధం తర్వాత ఇది మరింత పెరిగింది. మాల్దీవుల పార్లమెంట్ ఇటీవల పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడుల్ని ఖండిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ తీర్మానం ఇజ్రాయిల్ పాస్‌పోర్టులు ఉన్న వారిని రాకను, ఇజ్రాయిల్ తయారు చేసిన వస్తువుల దిగుమతిని నిషేధిస్తుంది. మరోవైపు, సోమవారం రాజధాని మాలేకి 7 కి.మీ దూరంలో ఉన్న హుల్‌హుమలేలోని సెంట్రల్ పార్క్ సమీపంలో మాల్దీవుల్లోని స్థానిక ప్రజలు, ఇద్దరు భారతీయులకు మధ్య జరిగిన వాగ్వాదం దాడిగా మారింది. రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇద్దరికి గాయాలు కాగా, వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ దాడిలో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఓ ఇజ్రాయిల్ మహిళా టూరిస్టుపై స్థానిక ప్రజలు వేధించారు. ఏప్రిల్ 30న ఓ ద్వీపం నుంచి ఆమెను తరిమికొట్టారు. దీనిని ఆ దేశానికి చెందిన రాజకీయ నాయకుడు మహ్మద్ జాకీ గర్వంగా షేర్ చేశాడు. "ఇజ్రాయిల్ దేశం మారణహోమం చేస్తున్న సమయంలో ఆ దేశానికి చెందిన ఓ టూరిస్టు ద్వీపంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించింది. ఆమెను స్థానికులు తన్నితరిమేశారు. ఆమె ప్రస్తుతం ఎయిర్ పోర్టు వెళ్లే మార్గంలో ఉంది. మానవత్వం ఇకపై వారిని స్వాగతించదు" అని ఎక్స్ వేదికగా కామెంట్స్ చేశాడు. ఇదిలా ఉంటే ఆ దేశంలో ఇటీవల తీవ్రవాదం పెరుగుతోంది. ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులే కాకుండా పాకిస్తాన్ ఆధారిత లష్కరే తోయిబాలు మాల్దీవుల్లో తిష్టవేశాయి. 2014-18న మధ్య ఇస్లామిక్ స్టేట్ కోసం పోరాడేందుకు 5 లక్షల మంది ఉన్న మాల్దీవుల నుంచి 250 మంది పోరాడటానికి వెళ్లారు. ఇందులో చాలా మంది చనిపోయారు. నివేదికల ప్రకారం 2004 సునామీ తర్వాత మాల్దీవుల్లో ఇస్లామిక్ రాడికలైజేషన్ పెరిగింది.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై తొలిసారి స్పందించిన ఏపీ సీఎం జగన్



అమరావతి : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై ఏపీ సీఎం వైఎస్ జగన్ తొలిసారిగా స్పందించారు. ప్రజల ఆస్తులను కొట్టేసేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న ఆరోపణలను ఖండించారు. విశాఖపట్నం జిల్లా పాయకరావుపేటలో నిర్వహించిన బహిరంగ సభలో జగన్ స్పందించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ భూములు ఇచ్చేవాడే కానీ.. భూములు లాక్కునేవాడు కాదని స్పష్టం చేశారు. ప్రజల భూములపై వారికే సర్వహక్కులు కల్పించడమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముఖ్య ఉద్దేశమని జగన్ వెల్లడించారు. ఎప్పుడో వందేళ్ల కిందట బ్రిటిషర్ల కాలంలో భూముల సర్వే జరిగిందని.. అప్పట్నుంచి మళ్లీ భూముల సర్వే జరగలేదని తెలిపారు. దీనివల్ల భూముల సబ్ డివిజన్ జరగకపోవడంతో క్రయవిక్రయాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని..

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# 'Sauce for goose is sauce for gander': CJI rebukes industry bodies' plea to defer disclosure of electoral bond numbers

New Delhi: The Supreme Court on told the industry bodies like CII, FICCI and Assocham that it would not hear their plea in connection with the disclosure of complete details Electoral Bonds launched as opaque system of donation for political parties as their plea was not board.Senior advocate Mukul Rohatgi submitted before a five-judge bench led by Chief Justice of India that he was appearing for major industry bodies."We have filed application this morning," he said."Your application is not numbered, it's not registered. What is sauce for the goose is sauce for the gander! Just because you're appearing for a big client, we will not tolerate this. You have to follow the rules in my court," the bench told Rohatgi."There is no such application in the board. Let it be circulated, we will deal with it in normal course," the bench told him."You are appearing for big clients, we will not tolerate this," the bench told the counsel who said if the court was making order, the application would become infructuous.The counsel said, "Kindly defer the order for release of alfa numeric numbers."Supreme Court orders SBI to disclose all electoral bond details by March 21"You were aware of when the proceedings were going on before this court, you could have intervened at that stage. What is this that after the judgment is passed," the bench told him.Rohatgi said he was aggrieved with the order passed on March 15."We were not parties," he said.The bench, however, said, "the whole world knew that the matter is going on. You come here after the judgment is delivered. That is not the way."Rohatgi said he has no problem with the list of donors and recipients."We will not hear you right now, we have specific application on board. You file an email. Our registry will deal with it," the bench said, making it clear to the counsel that it would not show any preferential treatment for his clients.

# Lok Sabha Elections 2024: BJP signs poll pact with PMK in Tamil Nadu, allots 10 seats

Chennai: The Bharatiya Janata Party (BJP) delegation comprising State President K Annamalai, and Union Minister L Murugan has signed the poll pact with Pattali Makkal Katchi (PMK) founder S Ramadoss and PMK president Anbumani Ramadoss for upcoming Lok Sabha election on Tuesday.The has got 10 Lok Sabha seats in the alliance led by BJP in Tamil Nadu.No decision on allocating the Rajya Sabha seat to PMK.The PMK president received Annamalai and Murugan by presenting shawls. The seat-sharing agreement between both parties was signed at the PMK leader's Thailapuram residence near Thindivanam.



Anbumani attacks DMK, AIADMK after joining BJP

Just after the PMK signed an agreement with the BJP, PMK president Anbumani Ramadoss attacked both Dravidian majors - the DMK and the AIADMK, without naming them.Anbumani Ramadoss said 'There is a hatred for the parties which ruled Tamil Nadu for the past 60 years. The people are eagerly awaiting a change in the State. To fulfill that wish of the people, the PMK has taken this decision to align with the NDA.'The PMK has been in alliance with both Dravidian parties in the past and very recently, the PMK was in alliance with the AIADMK in the 2021 Assembly elections.Anbumani added, 'For the past 10 years, the PMK has been a partner of the NDA. The PMK will contest the LS Polls in alliance with the NDA. The PMK took this decision to ensure the continuance of the government led by Narendra Modi as PM once again and to bring in changes in Tamil Nadu. The NDA will have a big victory not only in Tamil Nadu but also at the national level.'

The political scenario changed in Tamil Nadu: Annamalai

Annamalai who also addressed the reporters, said, 'It is a strong alliance. The political scenario has changed since Monday night due to the decision taken by the PMK to align with the BJP-led NDA. We came to Thailapuram from Coimbatore overnight. Both S Ramadoss and Anbumani Ramadoss will be taking part in the public meeting to be addressed by Prime Minister Narendra Modi.'

PMK leaders to participate in PM Modi's rally in Tamil Nadu today

PMK founder and PMK president are likely to attend the Salem public meeting in Tamil Nadu to be addressed by Prime Minister Narendra Modi late in the day.PMK on Monday decided to go with BJP in the Lok Sabha elections. Vadivel Ravanan, PMK general secretary said that the details of the seat sharing will be announced by party founder S Ramadoss within a day or two.

# 'Welcome to Tihar Club': Jailed 'Conman' Sukesh Mocks Kavitha 'Akkaiah' in New Letter, Claims Kejriwal Threatened Him

Conman Sukesh Chandrashekhar, who is lodged in Delhi's Mandoli prison, released another explosive letter welcoming 'Akkaiah' K Kavitha to the 'Tihar Club' and suggested that he has more information to reveal about Delhi Chief Minister Arvind Kejriwal.In his letter addressed to Kavitha, Sukesh, who is currently in jail in a Rs 200-crore money laundering case, said that those denying their wrongdoings by calling the allegation fake and political with hunt are getting back their karma. He said he would soon expose Kejriwal as well."The truth has prevailed, the dramas of saying fake cases, fake allegations, the political witch hunt have fallen flat, all your karmas are coming back to you," the letter stated.Addressing Kavitha, Sukesh further wrote, "You always thought you were untouchable. But you forget this is the new Bharat, the law is stronger than ever."The jailed conman further claimed that two predictions made by him last year - one that the "BRS would be thrown out of power in Telangana" following the 2023 Assembly elections and second that Kavitha will be arrested and be a part of Tihar club, turned out to be true.The letter comes after the ED arrested BRS leader and former Telangana Chief Minister KCR's daughter K Kavitha after an hours-long raid at her premises in Hyderabad. She was later brought to




Delhi for questioning in a money laundering case linked to the now-scrapped Delhi excise policy.

Kavitha's Arrest Will Open "Pandora's Box of Corruption"

In his latest letter, Sukesh further alleged that Kavitha's arrest will open a "Pandora's Box of corruption" and that his "dearest friend Arvind Kejriwal will be exposed to another level."All your corrupt associates, including the king of corruption, my dearest Arvind Kejriwal, are going to be exposed to another level. Thousands of crores that you and your party have looted and stacked in Singapore, Hong Kong and Germany will all be out in the open," the letter read.The conman concluded his letter with a request to Kavitha urging her to stop hiding evidence. "There is enough evidence to prove all your corruption… Will see you soon, akkaiah, face-to-face. I welcome you to the greatest Tihar club," he wrote.

# Rail Minister Ashwini Vaishnaw Reveals When India's First Bullet Train Will Start Running

The much-awaited bullet train project will be ready by 2026, with services between Surat and Bilimora, Railways minister Ashwini Vaishnaw said at the Rising Bharat Summit 2024 in New Delhi on Tuesday. Vaishnaw said the train will not be just a mode of transportation but will connect the economies of cities between Mumbai and Ahmedabad."It is not just a means of transportation. When it runs, it will connect the economy of all the cities around it… Mumbai, Thane, Vapi, Surat, Vadodara, Anand and Ahmedabad will become a single economy zone… The train will be ready by 2026… The train will run first between the Surat-Bilimora section," the minister said.He further said while countries take 20



years to build a 500 km project, India will complete it in 8-10 years. The service will be world-class, he assured.The bullet train will pass through Gujarat, Dadra and Nagar Haveli and Maharashtra. The total land required for the project is around 1,400 hectares. The total length of the bullet train corridor is divided into three states/UTs - 156 km in Maharashtra, 4 km in Dadra and Nagar Haveli and 384 km in Gujarat.As per the National High Speed Rail Corporation Ltd (NHSRCL), executing the Mumbai-Ahmedabad High Speed Rail (MAHSR) project, 100% land has been acquired for the project across Maharashtra and Gujarat. Also, all the civil contracts have been awarded in the two states.As of February 28, at least 143 km of girders have been launched and 289 km of pier casting have been completed.The total cost of the MAHSR project was estimated as Rs 1 lakh crore in 2015. About 81 percent cost of the MAHSR Project is being funded by the Government of Japan and remaining cost is being provided through the Equity by the shareholders - Government of India (Ministry of Railways) (50%), Government of Gujarat (25%) and Government of Maharashtra (25%).The work on the country's first bullet train started in September 2017 in Ahmedabad, Gujarat. Prime Minister Narendra Modi and former Japanese Prime Minister late Shinzo Abe jointly laid the foundation stone for the project.The project was targeted to be completed by December, 2023. However, several factors are impacting the project growth, including pace of land acquisition

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# Biden's age haunts his appearances - and elections

